## భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ




16లో.. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 20, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


# జిల్లాలో వడగండ్లతో రైతన్నలు ఆగమాగం..



## నేలకొరిగిన వరిపంట.. రాలిన మామిడి

**బచ్చన్నపేట మండలంలో..:** అకాలవర్షంతో అన్నదాత ఆగమాగం అయ్యాడు... కష్టపడి పండించిన పంట కండ్లముందే తడిసి ముద్దవుతుంది. పొత్తిళ్లలో ఉన్న బిడ్డ లాగా కంటికి రెప్పలా కాపాడిన పంట కేవలం ఒక్కరోజు కురిసిన వర్షానికి అతలాకుతలమైంది. అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు చేసిన నిర్లక్ష్యం వల్లే పంట పూర్తిస్థాయిలో వర్షానికి తడిసిందంటూ రైతులు ఆవేదనతో ఆరోపణలు చేస్తున్నారు. శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం తీవ్ర నష్టం కలిగించింది.

2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లావ్యాప్తంగా పలు మండలాల్లో అకాల వగండ్ల వర్షాలతో రైతన్నల పరిస్థితి దయనీయంగా మారుతుంది. శనివారం సాయంత్రం జనగామ జిల్లా రఘునాథపల్లి, బచ్చన్నపేట, తరిగొప్పుల, నర్మెటతోపాటు తదితర ప్రాంతాలలో కురిసిన వడగండ్ల వర్షాలకు పదిరోజుల్లో కోతకు వచ్చిన వరిపంట నీటిపాలైంది. దీనికి తోడు ఈదురు గాలులకు, రాళ్ల వర్షానికి మామిడికాయలు నేలరాలాయి. అలాగే జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు ప్రాంతాల్లో రైతులు విక్రయించేందుకు తీసుకవచ్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షానికి తడిసి ముద్దయ్యింది. దీంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ఆరుగాలం కష్టించి పండించిన పంట ఒక్కరోజు కురిసిన అకాల వర్షానికి నేల రాలడంతో పంటపై చేసిన అప్పులు ఎలా తీర్చాలనే ఆవేదనతో రైతులు లబోదిబో మంటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తడిసిన పంటను కొనుగోలు చేసి రైతన్నలను ఆదుకోవాలని కోరుతున్నారు.

# మెయిన్స్‌లో మేరుపర్వతం షైన్



P. Sri Mahesh
(App. No. 250310030686)
98.67



G. Vikas
(App. No. 250310488959)
98.59



Ch. Srithan
(App. No. 250310037884)
96.04

**జెఈఈ-2025 ఫలితాల్లో ప్రభంజనం కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ముందడుగు**

ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో : జెఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో **98.67** పర్సన్‌టైల్ సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా తమసంస్థ అద్భుత ఫలితాలను తెచ్చుకున్నదని "షైన్" విద్యాసంస్థల ఛైర్మెన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, మూగుల రమేష్, పి.రాజేంద్రకుమార్‌లు పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. మంగళవారం విడుదలైన ఈ ఫలితాల్లో షైన్ జూనియర్ కళాశాల జాతీయస్థాయి ఫలితాలను.. 2లో..



# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంటల కొనుగోలుకు చర్యలు

- ధాన్యం కొనుగోలుపై కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

2 లో..




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి వర్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.

# జిల్లాలో వడగండ్లతో రైతన్నలు ఆగమాగం..



మొదటిపేజీ తరువాయి

వారం రోజుల్లో కోతకు వచ్చిన వరిపొలాలు వర్షానికి నేలవాలాయి. చేతికి అంది వచ్చిన ధాన్యం తడవడం, కొట్టుకుపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బచ్చన్నపేట మండలంలో కేసిరెడ్డిపల్లి, కట్కూర్, కొడవటూరు, బండనాగారం, ఆలింపూర్ బచ్చన్నపేట మండలకేంద్రం గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసినట్లు రైతులు వాపోతున్నారు. ధాన్యం కొనుగోలు చేయకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం వహించారని వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలం పలు గ్రామంలో వర్షంతో పాటు భారీ సైజులో ఉన్న రాళ్ల వాన పడింది. పలు ప్రాంతాల్లో, మామడి కాయాలు నేలరాలడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి..: గంగం సతీష్ రెడ్డి (మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు)**

రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. మండల వ్యాప్తంగా అకాలవర్షాలతో వరి ధాన్యం తడిసి రైతులు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఆరుగాలం అప్పులు చేసి పండించిన పంట అకాల వర్షానికి ధాన్యం తడిసి అన్నదాతలు హరిగోసపడుతూ ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతులకు నష్టపరిహారం తడిసిన ధాన్యాన్ని తేమ శాతం లేకుండా కొనుగోలు చేయాలన్నారు.

**తరిగొప్పుల మండలంలో..:**

అకాల వర్షం తో రైతన్నకు అపార నష్టం జరిగింది. తరిగొప్పుల మండలంలోని అబ్దుల్‌నాగారం, నర్సాపూర్ తదితర గ్రామాలలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో బీభత్సంగా వర్షం కురిసింది. ఇండ్ల పై కప్పులు లేచిపోయాయి. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసి ముద్దయింది. ఇది ఇలా ఉండగా గాలి బీభత్సానికి మామిడి తోటలలోని కాయలు 90శాతం వరకు నేలరాలడంతో రైతులు ఏమీ చేయలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. మామిడి తోటలకు పెట్టుబడి పెట్టి రాబడి కోసం ఎదురుచూస్తున్న రైతు కంట కన్నీరు మిగిలింది. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలన్నారు. ఈదురు గాలులతో వరి పైరు సైతం పూర్తిగా నేలకొరిగింది. ఏది ఏమైనా అకాల వర్షాల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు మొరపెట్టుకుంటున్నారు.



**వెంటనే స్పందించిన ఎస్ఐ..:**

గాలి బీభత్సానికి రోడ్డు కు అడ్డంగా వృక్షాలు విరిగిపడడంతో వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా తరిగొప్పుల ఎస్సై గుగులోత్ శ్రీదేవి వెంటనే స్పందించి జెసిబి సహాయంతో రోడ్డుపై ఉన్న చెట్ల కొమ్మలను పక్కకు తీసి వేయించారు.వెంటనే స్పందించిన ఎస్ఐ కి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

**రఘునాథపల్లి మండలంలో..:**

గాలివాన బీభత్సంతో మండలంలోని సోమయ్యకుంట తండా మండల గూడెం, మేకలగట్టు, మాదారం గ్రామాలలో మామిడి కాయలు వరి ధాన్యం నెలరాలలో నేల రాలడంతో రైతులు లబోదిబో మొత్తుకుంటున్నారు. దీంతో రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



**నర్మెట మండలంలో..:**

నర్మెట మండలకేంద్రంతో పాటు పలు గ్రామాలలో శనివారం రోజున కురిసిన వడగండ్ల వర్షానికి ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయ్యింది. అంతేగాక ఈదురు గాలులతో రోడ్లపక్కన చెట్లు నేలకొరిగినాయి. దీంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొన్నాయి. వడగళ్ల వానతో వరిచేనులు నేలకొరిగి ధాన్యం రాలిపోవడంతో ఆరుగాలం కష్టించి పండించిన పంట తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాగా, తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. నష్టం జరిగిన వరి పంటకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా మండలంలోని ఇప్పలగడ్డ గ్రామంలో అంగన్వాడీ సెంటర్ పైరేకులు ఈదురుగాలులకు కొట్టుకపోయాయి.



# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంటల కొనుగోలుకు చర్యలు



మొదటిపేజీ తరువాయి

ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగిలో 127.5 లక్షలమెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్‌లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని , దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మోలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మోలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13వేల కోట్లు ఖర్చు చేసి 30లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సరస్వతి, సివిల్ సప్లై డిఏం హాతీరామ్, మార్కెటింగ్, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మెయిన్స్‌లో మేరుపర్వతం ఫైన్




మొదటిపేజీ తరువాయి

సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. తమ సంస్థ లొలినుంచీ అడ్వాన్స్ అలానే నీట్‌లలో వరంగల్ కేంద్రంగా అత్యున్నత శిక్షణ ఇస్తున్నదని వారు వివరించారు. గ్రామీణ విద్యార్థినీ విద్యార్థులకు సయితం చక్కని అకడమిక్ ప్రోగ్రామింగ్, ప్రణాళికల ద్వారా వారిని ఆణిముత్యాలుగా తయారుచేస్తున్నట్లు చెప్పారు. జాతీయ స్థాయిలో పర్సన్‌టైల్ సాధించిన పి.మహేష్-98.67 (250310030686), జి.వికాస్-98.59 (250310488959), సిహెచ్ శ్రీతన్-96.04 (250310037884)లు అద్భుత విజయాలు సాధించారని, వీరిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. వీరితోబాటుగా మరో 29మంది విద్యార్థులు 90.0 పైగా పర్సన్‌టైల్ దక్కించుకోవడం ముదావహమని ఛైర్మెన్ యాదవ్ కొనియాడారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ మోటివేషన్‌తో సాధారణ విద్యార్థులను కూడా మెరికల్స్‌గా తీర్చిదిద్దడం తమ ప్రత్యేకతని, ప్రతీ విద్యార్థిపైనా ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధ చూపిస్తామని, ఆకారణంగానే ఇంతటి విజయాలు సొంతం చేసుకోగలుగుతున్నామంటూ, ఇందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ఆయన పేరుపేరునా ధన్యవాదాలర్పించారు. ఈ అభినందన కార్యక్రమంలో ఫైన్ విద్యాసంస్థల డైరెక్టర్-ఐఐటి కో ఆర్డినేటర్ రమేష్‌యాదవ్ ప్రిన్సిపల్ మారబోయిన రాజుగౌడ్, శ్రీ శ్రీనివాస్, శ్రీమతి సంధ్య, శ్రీ ప్రశాంత్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా బునియాడి కార్యకర్తల శిక్షణ సమావేశంలో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య

**ఆదివాసీలు, గిరిజనులు, రాజకీయంగా, సామాజికంగా ఎదిగినప్పుడే సమాజంలో సరైన గుర్తింపు వస్తుంది...**

**మతం, దేవుడి పేరుతో బీజేపీ, ప్రధాని మోదీ రాజకీయాలు చేస్తున్నారు**

**మోదీ పాలనలో అన్ని వ్యవస్థలనూ నాశనం చేస్తున్నారు**

**రాహుల్ గాంధీ గారు దేశ ప్రజలను ఏకం చేయడానికి, వారికి న్యాయం చేయాలని పోరాటం చేస్తున్నారు.**

**!!వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**

*ప్రభాతవార్త సుబేదారి:*

ఏఐసిసి ఆదేశాల మేరకు తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హన్మకొండ హరిత కాకతీయ హోటల్ లో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా బునియాడి కార్యకర్తల సమ్మేళన్ 3 రోజుల శిక్షణ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ గారితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే లు రాంచంద్రు నాయక్, మురళి నాయక్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ....దేశంలో హింసను, విద్వేషాన్ని వ్యాప్తి చేయడమే ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతమని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మతం, దేవుడి పేరుతో బీజేపీ, ప్రధాని మోదీ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. దేశంలోని ప్రతి ఇంట్లోనూ దేవుడు ఉన్నాడు. కానీ మోదీ మాత్రం దేవుడు తన దగ్గరే ఉన్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారు అని విమర్శించారు. మోదీ పాలనలో అన్ని వ్యవస్థలనూ నాశనం సిహిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్నామని చెప్తూ బలహీనం చేస్తున్నారన్నారు. మణిపూర్ ఘటనపై పార్లమెంట్లు ఒక్కసారి కూడా మోడీ నోరు మెదపలేదన్నారు. మోడీ విభజించు పాలించు అనే సూత్రం ఆధారం చేసుకొని పరిపాలన కొనసాగిస్తున్నాడని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గారు ఒక రాజకీయ నాయకుడే కాదు గొప్ప మానవతావాది అని ఎంపీ తెలిపారు. రాహుల్ గాంధీ గారు దేశ ప్రజలను ఏకం చేయడానికి, వారికి న్యాయం జరగాలని పని చేస్తున్నారని వెల్లడించారు. ఆదివాసీలు, గిరిజనులు, రాజకీయంగా సామాజికంగా ఎదిగినప్పుడే సమాజంలో సరైన గుర్తింపు వస్తుందని ఎంపీ అన్నారు. దేశంలోని గిరిజన ఆదివాసీల హక్కుల కోసం కాంగ్రెస్ ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ఒక్కో కాంగ్రెస్ కార్యకర్త ఒక్కో సైనికుల్లా పనిచేసి రాహుల్ గాంధీ గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి శిక్షణ తరగతుల కన్వీనర్ రాహుల్ బాలే, డా. తేజావత్ బెల్లయ్య నాయక్, ఏఐసిసి, పిసిసి ప్రతినిధులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మహిళల హక్కులు హరించబడ్డాయి..

## -ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ

*జనగామ టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*

బిజెపి పాలనలో మహిళల హక్కులు హరించబడ్డాయి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ యాదిలో మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర లో సిద్దిపేట జిల్లా నుండి జనగామ జిల్లా కేంద్రం చేరుకున్న సందర్భంగా ఐద్వా జనగామ జిల్లా కమిటీ బస్టాండ్ చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికింది అనంతరం అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం నెహ్రూపార్క్ సెంటర్లో ఇర్రి అహల్య అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, అధ్యక్షురాలు అరుణజ్యోతి మాట్లాడారు మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులు బిజెపి పాలనలో హరించబడుతున్నాయన్నారు. రాజ్యాంగంలో స్త్రీ పురుషులకు సమాన హక్కులు కల్పించబడ్డాయని అన్నారు. కానీ అసమానతలు ఇంకా తగ్గడం లేదన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులు చట్టాలు అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కతవా హత్రాస్ ఉన్నావో మణిపూర్ ఘటనల్లో బిజెపి మంత్రులు నిందితుల పక్షాన నిలబడి వారిపై కేసు హైలు కేసులు పెట్ట వద్దనీ ప్రదర్శన చేశారు ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం 33శాతం రిజర్వేషన్ మహిళా బిల్లు ప్రవేశపెడతామని చెప్పి పార్లమెంటులో ప్రవేశపెట్టి అమలు చేయకుండా డీలిమిటేషన్ తర్వాత అమలు చేస్తామని మహిళల్ని మోసం చేసిందన్నారు అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని అంతరిక్షంలో కూడా మహిళలు వెళుతున్నటువంటి నేటి యుగంలో భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనస్మృతి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో సక్రమంగా అమలు చేయకుండా తాత్సారం చేస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. జనగామ గడ్డ పోరాటాల గడ్డ ఈ గడ్డపై అనేకమంది మహానుభావులు పోరాటం చేసి ప్రజలకు భూమిని అందించిన గడ్డ జనగామ గడ్డ అన్నారు. జనగామ గడ్డపై చిట్యాల ఐలమ్మ పోరాటం చేసిన పోరాట స్ఫూర్తిని నేటి మహిళలు ఉనికిపుచ్చుకొని మహిళా సమస్యల పరిష్కారంలో మహిళలను చైతన్యం చేస్తూ మహిళా హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవేటి సరళ ఆశాలత లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాయిలీల, జిల్లా కార్యదర్శి ఎండి షబానా, జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవాని, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పి.కళ్యాణి, బి.రమ, సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, టిపిఎస్కే జిల్లా నాయకులు సాంబరాజు యాదగిరి, వ్యాకాస జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.సుమ, కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు నిర్మల, శ్రీలత, మమత, రజిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## నేరాలు-దారుణాలు

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

*పరకాల ఏప్రిల్ 19 (ప్రభాత వార్త)*

పరకాల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాన్ పాక గ్రామంలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు.5 లీటర్ల గుడుంబా,500 లీటర్ల చర్కర పానకాన్ని స్వాధీనం చేసుకుని



పారబోశారు. బాదావత్ శ్రీను,బానోత్ సురేష్ ల పై కేసు నమోదు చేశారు. గుడుంబా తయారీని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు ప్రయత్నాలు సాగిస్తున్నా... క్షేత్ర స్థాయిలో మాత్రం అమలు కావడం లేదు. నిరంతరం ఎక్కడో చోట గుడుంబా తయారీ జరుగుతూనే ఉంది. మరింత ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ దాడుల్లో సీఐ తాతాజీ, ఎస్ఐ జ్యోతి ,సిబ్బంది లక్ష్మణ చారి, రవీందర్, సమ్మయ్య, విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

### తహసీల్దార్ గిరిబాబు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

గ్రామ రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గిరిబాబు అన్నారు. సోమవారం నాడు మండలంలోని



లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీలో, నల్లగుంట రైతు వేదికలో నిర్వహించే గ్రామ రెవెన్యూ సదస్సును ఈ గ్రామాల రైతులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని, ఈ సదస్సులో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను ఆర్జీల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. శనివారం మండలంలోని వెంకటాపూర్, రామంజపూర్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా వెంకటాపూర్ రైతుల నుంచి 498 దరఖాస్తులు, రామంజపూర్ రైతుల నుంచి మొత్తం 429 ఆర్జీల దరఖాస్తులు వచ్చినట్లు, ఈ దరఖాస్తులలో వివిధ రకాల భూ సమస్యల గురించి ఆర్జీ దరఖాస్తులు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు.

## కేయూ డిగ్రీ బ్యాక్‌లాగ్ పరీక్షలు వాయిదా..

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని కొన్ని ప్రైవేటు కళాశాలలలు డిగ్రీ (రెగ్యులర్) రెండవ, నాల్గవ, అరవ అదే విధంగా డిగ్రీ (బ్యాక్ లాగ్) మొదటి, మూడవ, ఐదవ పరిక్షలకు సంబంధించి విద్యార్థి పరిక్షా ఫీజు, నామినల్ రోల్ పంపని నైపథ్యంలో ఏప్రిల్ 21వ తేది నుంచి జరుగవలసిన కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ (రెగ్యులర్) రెండవ, నాల్గవ,అరవ అదే విధంగా డిగ్రీ (బ్యాక్‌లాగ్) మొదటి, మూడవ, ఐదవ పరిక్షలు వాయిదా వేస్తునట్టు, తిరిగి ఈ పరిక్షలు ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియచేస్తామని పేర్కుంటూ విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల శనివారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేసారు.




## ధ్యానం వలన మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది

**-కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య**

*కాటారం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో హార్ట్ ఫుల్ నెస్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడిటేషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ శిబిరంలో కాటారంకు చెందిన మహిళలు పురుషులు, సీనియర్ సిటీజన్స్ పాల్గోని మెడిటేషన్ చేశారు. ఈ సందర్బంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..ధ్యానం చేయడం వలన ఒత్తిడిని తగ్గించుకోవచ్చునని, అలాగే ధ్యానం వలన ప్రతి ఒక్కరు వారి భావోద్వేగ మానసిక ఆరోగ్యన్ని మెరుగుపరచుకోవచ్చునని అన్నారు. ధ్యానం శిక్షణ కోసం ఏర్పాట్లు చేసిన ఆదర్శ పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరెస్పాండంట్ కార్తీక్ రావుకి హార్ట్ ఫుల్ నెస్ బృందం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హార్ట్ ఫుల్ నెస్ ట్రైనర్స్ చెరుకుపల్లి రవీందర్, మాధవి, లక్ష మ్రణ్, జనగామ కరుణాకర్ రావు, కార్తీక్ రావు, రవీందర్ రావు, ఆత్మకూరి కుమార్, తిరుపతి, మల్లికార్జున్, వేణుగోపాల్, అశోక్, రాంనారాయణ, మహేష్, రాజు శ్రీలత రెడ్డి, సునీత, తిరుమల, లక్షి మ్మ, తేజ, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పుట్ట మధూకర్

*కాటారం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో కొట్టె రాంబాయి ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. మృతురాలి ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్న ప్రకటించారు. పరామర్శలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, నాయకులు కొండగొర్ల వెంకటస్వామి, గాలి సడువలి, జక్కు శ్రవణ్, చీమల వంశీ, గంట సమ్మయ్య, పాగే రజకర్, గంట ప్రభానందం తదితరులు ఉన్నారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సిలువ విజయ యాత్ర

*కాటారం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలో కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సందర్భంగా సిలువ విజయ యాత్రను నిర్వహించారు. యేసుక్రీస్తు ప్రభువు 2000 సంవత్సరాలకు పూర్వము సిలువ వేయబడి మూడవ దినమున తిరిగి లేచిన సందర్భమును జ్ఞాపకం చేసుకుని ఏసుప్రభువు మరణమును గెలిచి తిరిగి లేచి తద్వారా మానవులకు పాపక్షమాపణ, శాంతి, నిత్యజీవమును, రక్షణ, సమాధానమును ప్రసాదించుటకు వచ్చిన దేవుడుగా నిరూపించు కున్నాడని, మరణ భయము అశాంతితో ఉన్న వారికి యేసు పునరుత్థానం నిరీక్షణను ఇస్తుందని కాటారం డివిజన్ పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పాస్టర్ కమిటీ సభ్యులు పాస్టర్లు డేవిడ్ మార్క్, ఆదాము,బన్సి లాల్, ప్రకాష్, ఐజాక్, జీవరత్నం, బ్రదర్ ప్రభుదాస్, ఆయా మండలాల పాస్టర్ల కమిటీ ప్రసిడెంట్, సంఘ పెద్దలు, క్రైస్తవ యూత్ పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతోనే పోషకాల ఆహారం అందుతుంది

**-మహదేవపూర్ సిడిపిఓ రాధిక రెడ్డి**

**-మల్హర్‌లో ఘనంగా పోషణ పక్షం వేడుకలు**

*మల్హర్‌రావు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

చిరుధాన్యాలతోనే మంచి పోషకాల ఆహారం



అందుతుందని మహదేవపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలకేంద్రంలోని తాడిచర్ల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మండల స్థాయి పోషణ పక్షం వేడుకలు నిర్వహించగా సిడిపిఓ రాధిక రెడ్డి ముఖ్య అతిథిగా హజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా వారికి న్యూట్రీషన్ కిట్‌పై అవగాహన కల్పించడంతో పాటు న్యూట్రీషన్ ఫుడ్‌ను అందించారు. గర్భిణీ



స్త్రీలకు సీమంతాలు చేశారు. 6నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసనలు నిర్వహించారు. 2సంవత్సరాలు దాటిన పిల్లలకు అక్షరాభ్యాసాలు చేపించినట్లు తెలిపారు. తల్లులకు, కిశోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం సిడిపిఓ రాధిక రెడ్డితో పాటు ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ..చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని, తద్వారా వారికి అన్ని రకాల సమిష్టి పౌష్టికాహారం చేకూరుతుందని అన్నారు. ప్రతి ఒక్కరి బాల్యం అంగన్‌వాడీ కేంద్రాల నుండే ప్రారంభం అయిందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో మంచి పోషకాలతో కూడిన ఆహారంను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కావున చిన్నారులను ఖచ్చితంగా అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించి వారికి బాల్యంలో అందే పౌష్టికాహారాన్ని అందిస్తే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ రాధిక రెడ్డితో పాటు నాయబ్ తహశీల్దార్ సుంకరి శ్రీనివాస్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు చీర్ల తిరుపతి రెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు, అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, హెల్పర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణీ



స్త్రీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బెల్లంపల్లి సురేష్ మాదిగ జన్మదిన వేడుకలు

*మహదేవపూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా శనివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ మాట్లాడుతూ.. మహదేవపూర్ మండలంలో సామాజిక ఉద్యమాలు, అన్యాయంపై పోరాటాలు, ప్రశ్నించేతత్వం, ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షులుగా ఉన్న తరుణంలో వర్గీకరణ రావడం అలాగే, ఎంతటి సమస్య అయినా వెనుదిరుగకుంట పోరాట స్ఫూర్తి ఉన్న నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన అధ్యక్షులు మంథని రవితేజ, బీజేపీ మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య యాదవ్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల సదానందం, మాజీ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తూటిచెర్ల దుర్గయ్య, సీనియర్ నాయకులు లింగాల సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకుంట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## పోషకాల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వీణ**

**-గంగారం-4 అంగన్‌వాడీలో పోషణ పక్వాడ వేడుకలు**

*కాటారం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*



పోషకాల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వీణ అన్నారు. శనివారం కాటారం మండలంలోని గంగారం-4 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో 1000రోజుల ప్రాముఖ్యతపై వివరించారు. అదేవిధంగా చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతోనే మంచి పోషకాలు లభిస్తాయని వివరించారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాల ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించారు. 6నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలిపారు. అనంతరం 6నెలలు నిండిన బాబుకి అన్నప్రాసన చేశారు. అంగన్‌వాడీ టీచర్ పి.సునిత, హెల్పర్ పద్మ, ఏఎన్ఎం మనోరమ, ఆశావర్కర్లు కవిత, కాంత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నిర్దేశిత సమయానికి పుష్కరాల పనులను పూర్తి చేయాలి

**-నిర్మాణ పనులల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-కాళేశ్వరంలో పుష్కర పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

*కాళేశ్వరం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*



నిర్దేశిత సమయానికి సరస్వతి పుష్కరాల పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం మహదేవ్‌పూర్ మండలంలోని కాళేశ్వరంలో మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మొదటగా విఐపి ఘాట్ వద్ద నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటర్ క్యూరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంపు, మరుగుదొడ్ల నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్దకు చేరుకొని ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ చేపట్టిన పనులను పరిశీలించి విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. మే 15 నుండి 26



వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున తాత్కాలిక, ,శాశ్వత ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్షి మ్మ, కుమార్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మనాలి లో దిగ్విజయంగా అడ్వెంచర్ క్యాంప్ చేసిన ఎన్ సి సి క్యాడెట్ కు సన్మానం

ప్రభాత వార్త హనుమకొం విద్యా విభాగం ఏప్రిల్ 19:

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి)హనుమకొండ లో బి ఎస్సి ప్రథమ సంవత్సరం చదువుచున్న ఎన్.సి. సి క్యాడెట్ ఎం.మహాలక్ష్మీ ౖ ఈనెలలో 10 రోజుల అడ్వెంచర్ క్యాంప్ కు హిమాచల్ ప్రదేశ్ లోని మనాలికి వెళ్లి అక్కడి సాహసోపేతమైన క్యాంప్ ను విజయ వంతంగా ముగించుకొని కళాశాలకు వచ్చిన సందర్భంగా కాళాశాల ఎన్ సి సి విభాగం అభినందన, సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రొఫెసర్ బి.చంద్రమోళి , ఎన్ సి సి కేర్ టేకర్ డా. బి.సువర్ణ , ఎన్ సి సి విద్యార్థుల ఆధ్వర్యంలో మహాలక్ష్మి ౖకి శాలువా,పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మనాలిలోని సాహసోపేతమైన పది రోజుల అడ్వెంచర్ క్యాంప్ కు వెళ్లిన మహాలక్ష్మి ౖని అభినందిస్తున్నాననీ, కళాశాలలో చదువుతోపాటు క్రమశిక్షణ,ధైర్య సాహసాలు , సమాజ సేవా దృక్పథం ఎన్ సి సి ద్వారా విద్యార్థులు నేర్చుకుంటున్నారనీ అన్నారు.తదనంతరం ఎన్ సి సి క్యాడెట్ మహాలక్ష్మి ౖ మాట్లాడుతూ మనాలి లో పది రోజుల అడ్వెంచర్ క్యాంప్ లో అత్యంత క్లిష్ట మైఆర్టిఫిషల్ రాక్ క్లైమ్బింగ్, నాచురల్ రాప్లింగ్, రివర్ క్రాసింగ్, 14 కిలోమీటర్స్ ట్రెక్కింగ్, సోలాంగ్ వాలీ లోని అంజనీ మహాదేవి టెంపుల్ సందర్శన మొదలైనవిక్యాంపులో చేసిన సాహస కార్యక్రమాలని తన అనుభవాలను సభలో తెలియజేశారు.అడ్వెంచర్ క్యాంప్ కు వెళ్ళడానికి అవకాశం కల్పించిన ప్రిన్సిపల్ కి, ఎన్ సి సి విభాగానికి ప్రత్యేకమైన కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాననీ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ సురేష్ బాబు అధ్యాపకులు కల్పన, మధు,రామకృష్ణారెడ్డి,యుగంధర్, ఎన్ సి సి క్యాడెట్ వెంకటలక్ష్మి ౖ, ఎన్ సి సి క్యాడెట్ లు, భోధన బోధనేతర సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొని మహాలక్ష్మి ౖని అభినందించారు.



## టీజీఎస్ఆర్టీసీ తార్నాక ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్ సేవలు

### ఉద్యోగులకు అందుబాటులోకి 12 బెడ్ల ఎమర్జెన్సీ కేర్ యూనిట్

### ప్రారంభించిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్

ఏప్రిల్ 19, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :

తార్నాకలోని టీజీఎస్ఆర్టీసీ ఆసుపత్రిలో గుండె జబ్బులకు సంబంధించిన క్యాథ్ ల్యాబ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. క్యాథ్ ల్యాబ్ తో పాటు 12 బెడ్లకు విస్తరించిన ఎమర్జెన్సీ కేర్ యూనిట్‌ను శుక్రవారం టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ప్రారంభించారు. ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ సహకారంతో తార్నాక ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్ ను సంస్ఠ ఏర్పాటు చేయగా.. క్రిటికల్ కార్డియక్ కేర్ యూనిట్ కు అశోక్ లేలాండ్ సంస్థ సహకరించింది. అలాగే, ఎమర్జెన్సీ కేర్ యూనిట్ విస్తరణకు నిర్మాణ్ డాట్ ఓఆర్జీ అనే సంస్థ ద్వారా ఐఓసీఎల్ ఆర్థిక సాయం చేసింది. ప్రారంభోత్సవంలో వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. టీజీఎస్ఆర్టీసీకి ప్రధాన వనరులైన ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుందని యాజమాన్యం భావించి.. తార్నాక ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా తీరిదిద్దామని చెప్పారు. దేశంలో ఏ ఆర్టీసీలో లేనివిధంగా ఉద్యోగులకు ఇక్కడ కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా మెరుగైన వైద్య సేవలను ఉద్యోగులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే తార్నాక ఆస్పత్రిలో 2021లో ప్రతి రోజు సగటున 600 అవుట్ పేషంట్లు రాగా.. ప్రస్తుతం దాదాపు అది 2 వేలకు పెరిగిందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని క్యాథ్ ల్యాబ్, క్రిటికల్ కార్డియక్ కేర్ యూనిట్ తో పాటు ఎమర్జెన్సీ కేర్ యూనిట్ విస్తరణకు సహకరించిన ఐఓసీఎల్, ప్యాక్ట్స్ ఫౌండేషన్, అశోక్ లేలాండ్ సంస్థల ప్రతినిధులను ఈ సందర్భంగా సజ్జనర్ అభినందించారు. ఈ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన పూర్తిస్థాయి లీళి, దిగి స్కాన్ సౌకర్యంతో పాటు ఎమర్జెన్సీ వార్డు, 24 గంటల ఫార్మసీ, ఫిజియోథెరఫి యూనిట్ అందుబాటులో ఉన్నాయన్నారు. తాజాగా క్యాథ్ ల్యాబ్ సేవలను ప్రారంభించడంతో ఇక్కడ అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఉద్యోగులతో పాటు వారి జీవిత భాగస్వాములకు గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ లో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి.. అందరి హెల్త్ ప్రొఫైల్స్‌ను రూపొందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలున్న 900 మందికి తార్నాక ఆసుపత్రిలో అత్యవసర చికిత్సను అందించి వారిని ప్రాణాపాయం నుంచి కాపాడినట్లు తెలిపారు. సాంకేతికతను వినియోగించుకుని ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్ లోనూ సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు ఎన్నో కార్యక్రమాలను యాజమాన్యం తీసుకువస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వెంకన్న, తార్నాక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజా మూర్తి, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్ తో పాటు ఐఓసీఎల్ నుంచి సురజ్ కుమార్, భాస్కర్ రావు, కైలాస్ కాంత్, నిర్మాన్ ఆర్గనైజేషన్ నుంచి శాంతి కుమార్, అనురాధ, ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ ఎండీ డాక్టర్ శ్రీనివాస్ కుమార్, అశోక్ లేలాండ్ ప్రతినిధులు నీరేష్ తివారి, సూర్యనారాయణ, రమేశ్ శాస్త్రి, పాల్గొన్నారు.



## అంగన్వాడి టీచర్లకు అవగాహన సదస్సు

హసన్ పర్తి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త.

మండలంలోని వంగ పహాడ్ గ్రామం లో అంగన్వాడి టీచర్లకు సురక్షి త గ్రామ కార్యక్రమం అవగాహన సదస్సు ఎఫ్ ఎమ్ ఎమ్ సాంఘిక సేవా సమితి హసన్ పర్తి మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో నాగారం సర్కిల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లకు సర్కిల్ మీటింగ్ సమావేశాన్ని ఉద్దేశించి మండల కోఆర్డినేటర్ సుదర్శన్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా ఉండునట్లు ప్రతి ఒక్క అంగన్వాడీ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. గ్రామాన్ని సురక్షి త గ్రామంగాచేయడానికిప్రతితండ్రి ,తల్లి ,కుమారుడు, కుమార్తె బాధ్యులుగా చేయాలని మంచి లక్షణాలను నేర్పించి సమాజానికి ఆదర్శంగా ఉండునట్లు అవగాహన కల్పించాలని కోరారు.గ్రామంలోని పిల్లలను కాపాడుటకు గ్రామ నోడల్ టీచర్ గా, రక్షకుగా, కమ్యూనిటీ లీడర్ గా, గ్రామ మిత్రులుగా, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్త ,హై స్కూల్ ఉపాధ్యాయురాలు, ఎన్జీవో ప్రతినిధి, బాధ్యులుగా ఉండి సురక్షి త గ్రామంగా చేయడానికి కంకణబద్ధలై ఉండాలని సూచించారు. మానవ అక్రమ రవాణా ముఖ్యంగా బలవంతపు పని ,బలవంతపు నేరాలు, అవయవాల దోపిడి, వాణిజ్య లైంగిక దోపిడీ, దౌర్జన్యాలు, లైంగిక వేధింపులు,వేశ్య వృత్తి, హింస శిశు హత్యలు ,పరువహత్యాలు, లింగా ఆధారిత హింస, మొదలైనటువంటి అంశాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ నాగారం సూపర్వైజర్ శిరీష గారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ ముఖ్యంగా బాల్య వివాహాల ,మీద అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహనతో పాటుగా ఇవి జరగకుండా క్షేత్రస్థాయిలో మీ బాధ్యత మరియు సామాజిక బాధ్యత అని ఎంచి ఏదైనా సమస్య జరిగితే సంబంధిత అధికారులకు తెలియపరచాలని కోరారు. గతంలో అంగన్వాడీ టీచర్లు ప్రతి సమస్యను సామర్ధ్య సామాజిక బాధ్యతగా ఎరిగి ప్రభుత్వానికి సహాయకులుగా, సహాయ సహకారాలు అందించారు.కార్యక్రమంలో నాగారం సర్కిల్లో ఉన్నటువంటి అంగన్వాడి ఉపాధ్యాయులు అవగాహన సదస్సుకు హాజరైనారు. ఈ సందర్భంగా నాగారంలోని అంగన్వాడీ కార్యకర్తలకు గ్రామ సురక్షి త బుక్ లెట్ ను అందించారు.






## జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో భూ భారతి పై అవగాహన సదస్సు

ప్రభాతవార్ధ సుబేదారి:

శనివారం హనుమకొండ మండల పరిధిలోని వి. ఆర్ బ్యాంకెట్ హాల్, వడ్డేపల్లి నందు భూ భారతి చట్టం రైతుల చుట్టం ఆర్ఓఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్) భూమి హక్కుల రికార్డు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్ భూభారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు తెలియజేశారు. తదుపరి రైతులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారు. అనంతరం భూభారతి చట్టంకు సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కే.నారాయణ, హనుమకొండ ఇన్చార్జి తాహసిల్దార్, రెవెన్యూ అధికారులు, హనుమకొండ మండలంకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.



## ఎక్కడి చెత్త అక్కడే..? తొలిగించని చెత్త ,

### శుభ్రం చేయని మురుగు కాలువలు

### పారిశుధ్యంపై చొరవ చూపని మున్సిపల్ అధికారులు


### మున్సిపల్‌లో అస్తవ్యస్తంగా మారిన శానిటేషన్-

### పట్టించుకోని ఉన్నతాధికారులు

### చెత్తతో కంపుగొడుతున్న పట్టణం

(పరకాల ప్రభాత వార్త)

పరకాల మున్సిపల్ పరిదిలో శానిటేషన్ విభాగం అస్తవ్య స్తంగా మారింది. మున్సిపల్‌లో ఏ వార్డులో చూసినా చెత్త కుప్పలు దర్శనం ఇస్తున్నాయి.పారిశుధ్యం లోపించడంతో ప్రజలు ఇబ్బందులు ప డి రోగాల పాలు అయ్యే అవకాశాలు ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో శానిటే షన్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. చెత్తను ఎత్తేయడంలో శానిటేషన్ విభాగం పూర్తిగా విఫలమైంది. పట్టణంలో రోజు వార్డుల్లో పూర్తి స్థాయిలో తొలగించడం లేదు. మున్సిపల్‌లో శానిటేషన్‌పై పర్యావేక్షణ లేకపోవడం కారణంగానే సంబంధిత అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్‌లో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూ పాల్సిన అధికారులు, చూసీ చూడనట్లు వ్యవహారించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని ఉన్నతాధికారుల, నాయకుల దృష్టికి తీసుకొస్తున్న యధావిధిగానే శానిటేషన్ సమస్య నెలకొంటుందని మాజీ కౌన్సిలర్లు ఆందోళ న వ్యక్తం చేస్తున్నారు.పట్టణంలో శానిటేషన్ మెరుగు పడేందుకు ట్రాక్టర్ లు, ఆటో ట్రాలి లు కొనుగోలు చేసి శానిటేషన్ సమస్య పరిష్కారిస్తమన్నా రు. కానీ కొనుగోలు చేయలేదు. పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకపోతుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొక తప్పడం లేదు. పట్టణంలో పారిశుధ్య కార్మికులు చెత్తను ఎత్తేయడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో శానిటేషన్ సమస్యను బాగు చేయాలని పట్టణంలో శానిటే షన్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



# గ్రామాల వారీగా కులగణన లెక్కలు ప్రకటించాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలి**

**పులి దేవేందర్ ముదిరాజ్‌మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు.అచ్చునూరి కిషన్ ముదిరాజ్**

**మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు**

*ములుగు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలో మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రోఫెషినల్స్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ అధ్వర్యంలో ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ విచ్చేసి మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రకటించిన




కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలిని, మేమెంతో మాకు అంతా వాటా అన్ని రంగాల్లో కల్పించాలి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, బండి రాజు ముదిరాజ్ సంయుక్తంగా మాట్లాడుతూ.... స్వాతంత్ర్య వచ్చినప్పటి నుంచి అగ్ర వర్ణాల చేతిఖిలో, వారి మోసపూరిత మాటలకు బీసీఖిలు అన్ని రంగాల్లో అణిచివేతకు, అవమానాలకు, అభివృద్ధిఖికి, వెనుకబాటు గురి అవుతునే ఉన్నారు. కానీ వారి బతుకుల్లో ఎక్కడ మార్పు కనబడడం లేదు. కావున ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన లెక్కలను గ్రామాల వారీగా ప్రకటించి, కులగణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్స్ ఇవ్వాలని, లేనియెడల ప్రతి జనరల్ స్థానాల్లో బీసీలు అత్యధిక స్థానాల్లో పోటో చేసి బీసీల సత్తా ఏంటో నిరూపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు బండి రాజు ముదిరాజ్, మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, మహబూబాబాబ్ జిల్లా అధ్యక్షుడు దుండి అశోక్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పోలుదాసరి రాము ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, చోప్పరి రాజేందర్ ముదిరాజ్, మల్లేబోయిన వెంకటేష్ ముదిరాజ్, మల్లికార్జున్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## డి.ఎం. డి.సి.ఎస్.ఓ.లో కంట్రోల్ రూం ఏర్పాటు

**టోల్ ఫ్రీ నెంబర్ 9347416178.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

*ములుగు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :*



జిల్లాలో ప్రస్తుత వేసవిలో ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు.ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ : 9347416178 కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు.జిల్లా లోని రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.రేషన్ కార్డులు లేనివారు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డులు లో పేరు అదనంగా జత చేయడానికి మీసేవ నందు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 7, 2025 నుండి ఈ ప్రక్రియ కొనసాగుతుందని మీ సేవ నందు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అర్హులను గుర్తించి వారికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు.జిల్లా ప్రజలు కొత్త రేషన్ కార్డు కోసం మీసేవ నందు దరఖాస్తు చేసుకోవచ్చునీ ఆ ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

# పసిపాప కుటుంబానికి పరామర్శ

**ధైర్యం చెప్పిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్**

*ములుగు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోనీ ఏరియా ఆసుపత్రిలో జరిగిన సంఘటన వల్ల చనిపోయిన పసిపాప కుటుంబాన్ని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య గారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ జిల్లా నాయకులు పాల్గొని పరామర్శించారు.... జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు... జరిగిన సంఘటన తెలుసుకున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ చిన్నారి తండ్రి తో మరియు గ్రామ పెద్దలతో మాట్లాడి మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి బాధ్యులను శిక్షి ంచి వారి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం వల్ల వారు ఒప్పుకున్నారని.. ఈ సందర్భంగా సూర్య మరియు రవిచందర్ గారు మాట్లాడుతూ .. సంఘటనకు సంబంధించిన విచారణ కమిటీ కూడా వెయ్యడం జరిగింది అని చెప్పారు... కానీ విషయంతెలియని కొందరు బిజెపి, బీఆర్ఎస్ నాయకులు అసలు విషయం తెలియక వారి రాజకీయ లబ్ధి కోసం వారి కుటుంబాన్ని రెచ్చగొట్టి కావాలని రోడ్డు మీద ధర్నాకు కూర్చోవడం సిగ్గు చేటు అని అన్నారు... భూ భారతి చట్టం కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర మంత్రుల పర్యటనను భంగం కలిగిన బిజెపి, బీఆర్ఎస్ నాయకుల భూములు ఎక్కడ పోతాయనో భయంతో పిచ్చి ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు... చిన్నారి తండ్రి మంత్రులకు తెలియజేయగా మంత్రి సీతక్క గారు జరిగిన సంఘటన గురించి తెలుసుకుని దానికి కారణం అయిన వారి మీద కలెక్టర్ గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి బాధ్యులను కచ్చితంగా వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి రైతుల శ్రేయస్సు కోసం ప్రవేశపెట్టిన భూ భారతి



చట్టం కార్యక్రమానికి వెళుతూ వారికి హామీ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు... విషయం తెలియని బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు మంత్రులు కనీసం పట్టించుకోలేదని అసత్యపు మాటలు మాట్లాడుతున్నారని నిన్న బాధిత కుటుంబాన్ని రెచ్చగొట్టిన నాయకులు ఎందుకు వారి కుటుంబాన్ని పరమర్శించలేదు అని ప్రశ్నించారు ఆ పార్టీలకు శవ రాజకీయాలు చేయడం తప్ప ఏమి తెలియదని అన్నారు,.. కొండగట్టులో బస్సు ప్రమాదం జరిగి అనేక మందికి పైగా చనిపోతే కనీసం పట్టించుకోని కేటీఆర్ ఈ రోజు టిఆర్ఎస్ పార్టీ పొంప్లిమేంట్ అయిన నమేస్తే తెలంగాణ పేపర్ లో వచ్చిందే నిజమని ట్విట్టర్లో పోస్టు చేసి ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమని పోస్టు చేశారు అధికారంలో ఉన్న అని రోజులు రాష్ట్ర ప్రజలను పట్టించుకొని వారు ఇవాళ ఇలాంటి మాటలు మాట్లాడుతుంటే ఆశ్చర్యమేస్తుంది అని అన్నారు... చనిపోయిన చిన్నారి తండ్రి మాట్లాడుతూ పాప చనిపోయిన బాధలో ఉంటే వారి కులానికి చెందిన కొందరు బీజేపీ నాయకులు వచ్చి కావాలని ధర్నా చేయగా వారి ద్వారా మేము కూడా ధర్నా చేశామని కానీ మంత్రి సీతక్క వెంటనే స్పందించి మాకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు అని చెప్పారు. .. మీడియా మిత్రులు కూడా నిజాన్ని మాత్రమే ప్రచారం చేయాలని సూచించారు. ఎందుకంటే మీడియా చెప్పింది నిజమని నమ్ముతారు ,నిన్నటి సంఘటన విషయం సాక్షి మరియు మన తెలంగాణ పేపర్లో మంత్రి సీతక్క స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అని రాస్తే నమస్తే తెలంగాణ పట్టించుకొని మంత్రులు అని రాయడం చాలా బాధాకరమని కానీ కొందరు నిజాలు ప్రచారం చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు... బాధిత కుటుంబానికి మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క కచ్చితంగా న్యాయం జరిగేలా అధికారులను ఆదేశించారు. అని వారి కుటుంబానికి వారి భార్యకు భవిషత్ లో ఎలాంటి ఇబ్బంది కాకుండా వైద్యం చేయించడానికి మా కాంగ్రెస్ పార్టీ తరపున సొంత ఖర్చులతో వైద్యం చెయ్యడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజు, ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అభినయ్ చారి,గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న, మాజీ సర్పంచ్ కెక్కెర్ల అశోక్ గౌడ్ ,మాజీ సర్పంచ్ జంగిరాల దేవన్న ,జిల్లా నాయకులు లక్కీ,యూత్ నాయకులు గూడెపు రాకేష్

## బాలాజీ థియేటర్లో ఫైర్ అవేర్నెస్ ప్రోగ్రాం

*ములుగు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త ;*

మన ములుగు జిల్లా లోని బాలాజీ సినిమా థియేటర్ లో అగ్నిమాపక శాఖ వార్షికోత్స వాల్లో భాగంగా ఫైర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించాము. ఈ కార్యక్రమల ద్వారా ప్రజల్లో అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన పెంచడం ముఖ్య ఉద్దేశ్యంగా పెట్టుకున్నాము.ఈ అవగాహన కార్యక్రమంలో మేము అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయో, అవి జరిగితే తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరంగా చెప్పాము. ప్రత్యేకంగా ఫైర్ ఎక్స్ టింగ్విషర్ వాడే విధానం, అగ్ని ప్రమాద సమయంలో ఎమర్జెన్సీ నుండి బయటపడే మార్గాలు, మరియు వ్యక్తిగత భద్రత కోసం పాటించాల్సి న నియమాలు గురించి సిబ్బందికి ప్రాక్టికల్ డెమో ద్వారా చూపించాము.ఈ కార్యక్రమానికి థియేటర్ సిబ్బంది హాజరయ్యారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా అందరికి అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్త తీసుకోవాలని, మరియు ముందు జాగ్రత్తలతో ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టమైన అవగాహన ఏర్పడింది.



# నిరంకుశ దొరల మాటలను ఇంకా ప్రజలు నమ్మరు

**కూరపాటి వెంకటనారాయణ**

**తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ చైర్మన్ కూరపాటి నారాయణ**



*ములుగు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :*

నమ్మి నాన పోస్తే పుచ్చి బుర్రలైనట్లు తెలంగాణ సెంటిమెంట్ తో రెండుసార్ల అధికారమిస్తే చంద్రశేఖర రావు తెలంగాణ ప్రజలపై తీవ్ర నిర్బంధాలను అమలుపరచాడని విశ్రాంత ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ద్వజమెత్తారు. ఈరోజు ములుగు పట్టణంలో విలేకరుల సమావేశంలో దళారి వ్యాపార రాజకీయ పార్టీల నుండి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకుందాం అనే కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన వారసత్వ, నిరంకుశ, ఆధిపత్య, దొరల పాలనలో తన సామాజిక వర్గానికి చెందిన విశ్రాంత అధికారులను మళ్లీ అత్యున్నత పదవులలో నియమించుకొని ప్రతినెల వందల కోట్ల రూపాయల జీత బత్తాలు ఇచ్చి ప్రజలపై నిర్బంధాలు అమలు చేశారు. రాష్ట్రములోని అత్యున్నత పదవులు తన సామాజిక వర్గానికి పంచి ఇచ్చారు. వందల ఎకరాల భూములను ఫామ్ అవుతులను కార్పొరేట్ వ్యాపారాలను సమకూర్చారు. అంకుశ పాలనను స్థిరీకరించుకోవడానికి ఫోన్ టాపింగ్ కుట్ర ద్వారా రాజకీయ పార్టీల నాయకుల, సంపన్నుల, సినిమా యాక్టర్ల , ఇతర వ్యాపారుల వ్యక్తిగత సమాచారాలను సేకరించి వారిపై నిర్బంధాలు మోపడం జరిగింది. ఎన్నికలలో గెలవడానికి తన సామాజిక వర్గానికి సంబంధించిన అధికారులను ఉపయోగించుకొని భూ దందాలు, అన్ని రకాల అక్రమాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు బంధువులను ప్రశ్నించినందుకు సిరిసిల్ల నేరెళ్లలో దళిత యువకులను చిత్రహింసలకు గురీ చేశారు. ఖమ్మంలో రైతుల చేతులకు బేడీలు వేయించాడు. మరియమ్మను లాకప్ మరణానికి గురి చేశారు. తెలంగాణ సాధన కొరకు ఉపయోగించిన ధర్నా చౌక్ ను మూసివేశారు. అప్రకటిత నిషేజ్ఞాలు అమలు చేశారు. పోలీసు రాజ్యం వికార్ల అనధికారుల అవినీతి రాజ్యం విస్తరింపజేశారన్నారు. ప్రజల డబ్బుతో నిర్మించిన 600 కోట్ల రూపాయల ప్రగతి భవనం లో ఉండి ప్రజలకు బాధిత ప్రజలకు, మంత్రులకు ఎమ్మెల్యేలకు ఇతర ఉద్యమకారులకు కలవడానికి కూడా సమయం ఇవ్వలేదు. కుటుంబ సభ్యులందరికీ ఫామ్ హౌస్ లు వందల ఎకరాల భూములు సమకూర్చారు. ఆస్తులు తెలంగాణలోనే కాకుండా దుబాయ్ లండన్ వరకు విస్తరించాయన్నారు. గంజి రఘు, తీన్మార్ మల్లన్న లాంటి అనేకమంది మీడియా మిత్రులను చెర పట్టారు. తనకు వత్తాసు పలకని మీడియా సంస్థలను అడ్వర్టైజ్మెంట్ అవకాశాలు ఇవ్వకుండా అణిచివేశారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా సభలు సమావేశాలు పెట్టుకోకుండా రజాకార్ల రాజ్యాన్ని చూపించి స్వేచ్ఛ స్వాతంత్రాలను నిషేధించారు. తొమ్మిది సంవత్సరాల పాటు అప్రకటిత ఎమర్జెన్సీని ఆధిపత్య పాలనను అమలుచేసి రాష్ట్రాన్ని దోచుకొని కుటుంబ సభ్యులకు దగ్గర బంధువులకు తాబేదారులకు కార్పొరేట్ సంస్థల యజమానులకు పాలుపంచాడు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలను తీవ్ర అణిచివేతకు దోపిడికి గురి చేశాడు. పేదలు చదువుకునే పాఠశాల జూనియర్ డిగ్రీ కళాశాలలను విశ్వవిద్యాలయాలను నిధులు లేకుండా చేసి తీవ్ర ఔక్షోభంలోకి నెట్టి మూసివేతకు దగ్గర తీసుకొచ్చారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా ఆదివాసీలను గిరిజనులను పేద వర్గాలను అభివృద్ధికి నోచుకోకుండా చేశాడు. గిరిజన ఆదివాసి రైతులను ఫారెస్ట్ అధికారులతో నిర్బంధాలకు గురి చేశారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో 8000 మంది రైతులు రైతు కూలీలు కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్రానికి ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి ఉత్త యంత్రాంగంలో అవినీతిని, బంధుప్రీతిని కులప్రీతిని పెంచి పోషించాడు. ధరణి పోర్టల్ ద్వారా లక్షల ఎకరాల ప్రభుత్వ మరియు పేద రైతుల భూములను తిరిగి భూస్వాములకు, జమీందారులకు అప్పచెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలకు గిరిజనులకు పోడు పట్టాలు వస్తాయని ఆశపడి మోసపోయారు. ములుగు, మంతెన ఆసిఫాబాద్ మహబూబాబాద్, దేవరకొండ మహబూబ్నగర్, జనగాం, హుస్నాబాద్ హుజూరాబాద్ మొదలగు ప్రాంతాలను అభివృద్ధి కేవలం కుటుంబ నియోజకవర్గాలైన గజ్వేలు సిద్దిపేట సిరిసిల్ల మొదలగు తన సామాజిక వర్గపు దొరల ప్రాంతాలను వేలకోట్ల నిధులతో అభివృద్ధి చేసి ఉత్తర తెలంగాణను భ్రష్టు పట్టించాడనీ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కూరపాటి వెంకట్ నారాయణతో పాటు తెలంగాణ ఉద్యమకారుల వేదిక నాయకులు శానబోయిన అశోక్, ఇనుముల సుధాకర్, మంకిడి రమేష్, మీసాల చంద్రత్యదితరులు పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారం వార్త

## అజాగ్రత్తగా ఉంటే అంతా అగ్గిపాలే

**మండుటెండల కారణంగా అగ్ని ప్రమాదాలు**

**ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్న అగ్నిమాపక విభాగం**

**ములుగు జిల్లాలో వారం రోజులుగా ఫైర్ ఆఫీసర్ అవగాహన కార్యక్రమాలు**

*ములుగు ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*



వేసవిలో మండుటెండ్ల కారణంగా అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున అగ్నిమాపక శాఖ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతుంది. అగ్ని పట్ల ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న అంతా అగ్గిపాలే అవుతుంది. మండుటల కారణంగా అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున సేవే భావంగా ములుగు జిల్లా విపత్తు స్పందన అగ్ని సేవల శాఖ అగ్ని ప్రమాదన నివారణకు కృషి చేస్తుంది. గత వారం రోజులుగా ములుగు జిల్లా ప్రజలకు వివిధ కార్యక్రమాలు ద్వారా అగ్ని నివారణకు ములుగు జిల్లా ఫైర్ ఆఫీసర్ కుమారస్వామి ఆధ్వర్యంలో సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. 1944 ఏప్రిల్ 14న ముంబైలో విక్టోరియా డాక్టర్లు అగ్నిప్రమాదం సంభవించగా 66 మంది అగ్నిమాపక సిబ్బంది సుమారు 800 మంది ప్రజలు మృతి చెందారు వారి స్మారకార్థము జాతీయ అగ్నిమాపక దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. అగ్నిమాపక దళం కేవలం అగ్ని ప్రమాదాల నివారణకే కాకుండా ప్రమాద సమయంలో వరదలు రోడ్డు ప్రమాదాలు కంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ప్రజలను కాపాడేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేస్తారు. సేవే కర్తవ్యం గా పనిచేసే అగ్నిమాపక దళం సిబ్బందికి మన వంతుగా కృతజ్ఞతలు తెలిపాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అలాగే అన్ని ప్రమాదాల నివారణకు ప్రజల వంతుగా బాధ్యతగా పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం ములుగు జిల్లా..ఫైర్ ఆఫీసర్ కుమారస్వామి అగ్ని ప్రమాదాల కొత్త తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించేందుకు వారం రోజులపాటు అగ్ని నివారణ వారోత్సవాలు జరుపుతున్నట్లు ములుగు జిల్లా ఫైర్ ఆఫీసర్ కె కుమారస్వామి ప్రభాతవార్తకు తెలిపారు. ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలను వివరిస్తూ ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలకు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా ప్రజలు నిప్పు రవి అని నిరక్ష ్యంల్లి చేస్తే సర్వం కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆయన సూచించారు.

## వన్యప్రాణులు అడవులు జాతీయ సంపద

**వాటిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది**

**వన్యప్రాణులను వేటాడే వస్తువులు స్వాధీనం**

**వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు**

**అబ్దుల్ రెహమాన్ ఫారెస్ట్ రేంజ్ అధికారి**

*ప్రభాత వార్త ఏటూర్ నాగారం:*

వన్యప్రాణులు అడవులు జాతీయ సంపదని వాటిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి కి ఉందని ఫారెస్ట్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ అన్నారు మండల కేంద్రంలోని అటవీశాఖ సమావేశ మందిరంలో శనివారంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని చింతలపాడు రాయబంధం రేగుల గూడెం ఐలాపూర్ మల్యాల దొడ్ల కొత్తూరు కొమరం భీమ్ నగర్ తదితర గొత్తి కోయ గుడాలలో అనుమానిత ప్రదేశాల్లో అటవీ శాఖ సిబ్బంది జరిపిన దాడుల్లో వన్య ప్రాణులు వేటాడే ఉచ్చులు బల్లాలు విద్యుత్ వైర్లు బాణాలు తదితర వస్తువులను స్వాధీనం చేసుకుని వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు చేపడతామని వన్యప్రాణుల చట్టప్రకారం చర్యలు చేపడతామని హెచ్చరించారు అనంతరం అడవుల సంరక్షణ వన్య ప్రాణుల సంరక్షణపైఅవగాహన కల్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి ప్రహ్లాద్, నారాయణ ఎఫ్ఎస్ఓ దయానంద్ రాజేష్ జ్యోతి అనూష సుమలత అశ్విని తదితరులు పాల్గొన్నారు



## ఉద్యమకారుల ప్లీనరికి తరలి రాండి

**ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య**

*ములుగు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :*

ఈ నెల 21 న హైదరాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమ కారుల ప్లేనరికి ములుగు జిల్లా లోని ఉద్యమ కారులు అధిక సంఖ్యలో తరలి రావాలని జిల్లా ఉద్యమ కారుల ఫోరం ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం ములుగు లోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లీనరీలో చెందిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంటి భద్రయ్య మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యమ కారులు అందరు తప్పనిసరిగా ప్లీనరీకి హాజరు కావాలని కోరారు.ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్లీనరిణి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రతి ఉద్యమ కారుడికి గుర్తింపు కార్డు, 250 గజాల ఇంటి స్థలం, 25000 పింఛను, బస్ పాస్, ట్రెయిన్ పాస్, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి,సీనియర్ ఉద్యమకారులు కొండి రమేష్ నర్ర భద్రయ్య, జాజా నర్సింహులు, చిగురు దేవేందర్, అన్న సాంబయ్య, రెడ్డి.సంధ్య రెడ్డి, యాస పూలమ్మ, యాస కమలమ్మ, సామ సరోజన, యేనాల ఉపేంద్ర, సామ సమ్మక్క,రేగుల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## 21 న జరిగే ఉద్యమకారుల ప్లీనరీని జయప్రదం చేద్దాం

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**

**జిల్లా అధ్యక్షుడు మురారి బిక్షపతి**

*ములుగు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :*



21 వ తేది సోమవారం సికింద్రాబాద్ జి హెచ్ ఎం సీ ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సదస్సులో జిల్లా ఉద్యమకారులు పాల్గొని జయప్రదం చేయాలని టి యు ఎఫ్ జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి కోరారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఉద్యమకారులను గుర్తించి వారికి సమున్నత స్థానం కల్పిస్తామని మేనిఫెస్టో లో కూడా పెట్టడం జరిగిందని, 250 గజాల స్థలం, పింఛన్ తదితర సౌకర్యాలు ఇస్తామని చెప్పినారని, నేటికి సంవత్సరం న్నర గడిచినా హామీలు నెరవేరలేదని, ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సదస్సు నిర్వహించనున్నట్లు బిక్షపతి తెలిపారు. ఈ సదస్సు కు ఉద్యమం లో సంబంధం ఉన్న అన్ని పార్టీ లలో ఉన్న ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఈ ప్లీనరీ ద్వారా ప్రభుత్వాన్ని హామీల పరిష్కారం నకు చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు..

# కోర్టులో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం

**- హైకోర్టు జడ్జి జె.అనిల్‌కుమార్**



*జనగామ టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :* జనగామ కోర్టులో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని హైకోర్టు జడ్జి జె. అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం హైకోర్టు జడ్జి జె.అనిల్ కుమార్ జనగామ కోర్టును సందర్శించారు. ఈసందర్బంగా హైకోర్టు జడ్జి అనిల్‌కుమార్‌కు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డి.సి.పి.రాజమహేంద్ర నాయక్, ఏ.సి.పి.పండరి చేతన్ నితిన్ గౌరవ ప్రదంగా పూల మొక్కలతో స్వాగతం పలికారు. ఈసందర్బంగా జిల్లా కోర్టు భవనంలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను హై కోర్టు పరిపాలన జడ్జి జె.అనిల్ కుమార్ దృష్టికి తేగా జిల్లా జడ్జి డి.రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో ఉన్న గుమస్తా సంఘ భవనం, ఈ సేవ, మహిళాబార్ అసోసియేషన్, లాకర్ రూమ్ లను సందర్శించి పరిశీలించారు.ప్రధాన రహదారిపై కోర్టు భవనం ఉండడంతో న్యాయవాదులు, కక్షిదారులు టిఫిన్, భోజనం సౌకర్యాలతో పాటు జిరాక్స్‌కు కూడా రోడ్ దాటి వెళ్ళవలసి వస్తుందని, తద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని నివేదించారు. అత్యవసర వసతులు కావడం వలన జిల్లా కోర్టు ఆవరణలోనే ఏర్పాటు చేస్తే ప్రమాదాలను నివారించ గలుగుతామన్నారు.అదే విధంగా మహిళా బార్ అసోసియేషన్ హాల్ సరిపోవడంలేదని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తే ఇబ్బందులు ఉండవన్నారు.అనంతరం క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాకు హై కోర్టు జడ్జి సూచించగా, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. హైకోర్టు జడ్జి జిరాక్స్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.అంతకుముందు కోర్ట్‌లోని బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాదులతో సమావేశమయ్యారు. కొత్తగా ఏర్పడిన బార్ అసోసియేషన్ సభ్యులు హైకోర్టు జడ్జిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. న్యాయ వాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విజ్ఞాపన పత్రాలు అందించారు. జిల్లాలో ఇటీవల కొత్తగా స్టేషన్‌ఘన్‌పూర్ లో కోర్ట్ ఏర్పాటు చేయడం వలన పాలకుర్తి, కొడకండ్ల ప్రాంతాల కేసులు జనగామకు రాకుండా స్టేషన్ ఘన్పూర్‌కు వెళుతున్నాయన్నారు. ఎన్నోఏళ్లుగా ఆ ప్రాంత వాసులతో తమకు అనుబంధం ఉందని, ఆ రెండు మండలాల కేసులు జనగామకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం కోర్ట్ ఆవరణలో హైకోర్టు జడ్జి, జిల్లా జడ్జి, ఇతర జడ్జిలు, న్యాయవాదులతో కలిసి మొక్కలు నాటారు. ఆర్డీఓ గోపిరామ్, తహసీల్దార్ హుస్సేన్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.హరిప్రసాద్ యాదవ్, జనరల్ సెక్రెటరీ పి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు శ్రీరామ్ శ్రీనివాస్, ఎం జాన్ రెడ్డి, ఎన్ రామ్మోహన్ రెడ్డి, బార్ అసోసియేషన్ మహిళా సెక్రటరీ సునీత రాణి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్, ఇతర న్యాయవాదులు, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో ఎంపి, ఎమ్మెల్యే సహపంక్తి భోజనం

*దుగ్గొండి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త* మండలంలోని ముద్దునూరులో సన్న బియ్యం లబ్ధిదారుడు దిద్దె సరోజన చేరాలు కుటుంబ సభ్యులతో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరామ్‌నాయక్, నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్యశారద సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ అడిగారు. మీతో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని పేద, సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుంగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని సన్నబియ్యం మార్కెట్‌లో కొనుక్కొని తినేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజల కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, జిల్లా పౌర సరఫరాల ధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గరీబ్ బస్తికి పట్టాలు ఇవ్వాలి

**-ఎంస్‌పి, డీబీడీపీఎస్**

*నర్సంపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త* నర్సంపేట పట్టణంలోని గరీబ్ బస్తీ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అగ్రకుల నిరుపేదలు వేసుకున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని డీబీడీపీఎస్ నాయకులు జలగాం రమేష్, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్పీ జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా అధ్యక్షుడు దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగలు డిమాండ్ చేశారు. నేడు 26వ రోజు నిరాహారదీక్ష సభాధ్యక్షులు మునిగె యాకుబ్ నిర్వహించగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా అంబేద్కర్ నగరంలోని గరీబ్ బస్తి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల నిరుపేద గుడిసెలు వేసుకోవడం జరిగింది. నిల్వనీడలేని పేద ప్రజలకు గరీబ్ బస్తీలో నీళ్లు, ఇంటి నెంబర్లు, రోడ్ల సౌకర్యం కరెంటు తక్షణమే ఏర్పాటు చేయాలని రిలే నిరాహార దీక్షలను ప్రారంభించడం జరిగిందన్నారు. దీక్షలకు సంఘీభావంగా ప్రజాస్వామిక వాదులు, వామపక్షాలు, ప్రజాస్వామిక పార్టీలు మద్దతు తెలియజేయడం జరిగిందని, తక్షణమే లోకల్ ఆర్డీవో తహసీల్దార్ మున్సి పాలిటీ కమీషనర్, జిల్లా కలెక్టర్ స్పందించాలని విజ్ఞప్తి చేశారు. దీక్షలో ఉద్యమ ప్రతినిధులు, ఉప్పన్న సాంబన్నచారి, రవి, వేణు, విజయ, ప్రమీల, నిర్మల, భూమమ్మ, నవ్య, అనిత, మల్లికాంబ, రవళి, రాములు, రాంచి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో సభకు తరలాలి

*నెక్కొండ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*



ఈ నెల 27న వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో తరలి విజయవంతం చేయాలని నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య అన్నారు. శనివారం నెక్కొండ మండలం సూరిపల్లి, నాగారం గ్రామాల సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. 27వ తేదిన ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో తరలి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లాయర్ కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ వైస్ ఎంపిపి దొనికెల సారంగపాణి, గ్రామ క్లస్టర్ ఇంచార్జి కారింగుల సురేష్‌గౌడ్, సూరిపల్లి మాజీ సొసైటి చైర్మన్ బండా సత్యనారాయణరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గాదె భద్రయ్య, బొల్లెపోయిన వీరస్వామి, బక్కి కుమారస్వామి, ఈదునూరి వెంకన్న, మండల సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

**-ఎంపి పోరిక బలరామ్‌నాయక్**



*దుగ్గొండి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త* రైతుల సమస్యలు పరిష్కారం కోసమే భూభారతి పోర్టల్ ఉపయోగపడుతుందని రైతులకు వారసత్వంగా వచ్చిన భూములు తల్లిదండ్రుల అనుమతితో హక్కు పొందవచ్చునని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరామ్‌నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రం రైతు కేంద్రంలో శనివారం భూభారతి చట్టంపైన రైతులకు అవగాహన జరిగింది. ఈ సందర్భంగా భూభారతి చట్టం 2025 నర్సంపేట నియోజకవర్గం పరిధిలో జిల్లా కలెక్టర్ సత్యశారద పాల్గొని భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపి బలరామ్‌నాయక్ మాట్లాడుతూ భూములను రక్షించుకొనుటకు వారసత్వ భూములను తల్లిదండ్రుల అనుమతితోనే అనుభవించే హక్కు కల్పించిందని చట్టం ద్వారా ప్రతి ఒక్క తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని బలరామ్‌నాయక్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కారం కోసమే భూభారతి అన్నారు. గ్రామాల్లో అన్ని భూముల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని ఎమ్మార్వో నుండి రాష్ట్ర రెవిన్యూ కమీషనర్ వరకు సమస్యలు పరిష్కారం అవుతాయని భూముల సమస్యల పరిష్కారం 80 శాతం తహసీల్దార్ వద్దనే పరిష్కరించబడుతాయని ఆర్డీవో 15 శాతం కలెక్టర్ 5 శాతం బాధ్యతలు ఉంటాయని లావుని పట్టాల భూములను సేద్యం చేసుకునే రైతులకు హక్కు కల్పిస్తామన్నారు. ప్రజాపాలన ప్రగతి బాట భూభారతి చట్టం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ 1999 పట్టాదారు పాస్ పుస్తకం నుండి ఆర్వోఆర్ చట్టం 2020లో కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయని అందుకు ప్రజాపాలన ప్రభుత్వం భూభారతి కొత్త ఆర్వోఆర్ చట్టం 2025ను తెచ్చిందన్నారు. పట్టాదారు పాస్‌బుక్ ఉంటేనే భూమిపై బలం ఉంటుందని ధరణి పోర్టల్ నుండి భూభారతి పోర్టల్ ద్వారా సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని భూముల పాస్‌బుక్‌లో తప్పులు ఉన్నప్పుడు ఇప్పుడు ఉన్న పోర్టల్ ద్వారా సమస్యలను అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. ఆర్డీవో నుండి కలెక్టర్ వద్దకు అప్పీల్ వచ్చి సమస్యలు పరిష్కారం అవుతాయి. సర్వే వ్యవస్థ బలోపేతం చేయాల్సి ఉంది. ఈ వ్యవస్థలు బలోపేతం కాగానే పోర్టల్ వ్యవస్థ పూర్తి స్థాయిలో అమలు అవుతాయన్నారు. కుటుంబ సభ్యులు భూముల సమస్యలు స్థానిక ఎంఆర్వో బాధితుల ఇండ్లల్లోకి వచ్చి సమస్యలు పరిష్కారం చేస్తారన్నారు. అధికారులు జవాబుదారి తనంగా ఉండటానికి కొత్త భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, మండల ప్రత్యేకాధికారి సంగీతలక్ష్మి, ఎంపిడివో డా.అరుంధతి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జెఏసి జిల్లా కన్వీనర్‌గా చెన్నారావుపేట తహసీల్దార్



*చెన్నారావుపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త* చెన్నారావుపేట తహసీల్దార్ ఫణికుమార్ వరంగల్ జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక ప్రైవేటు కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ పెన్షనర్ల జేఏసీ కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర నాయకులు అన్నమనేని జగన్మోహన్‌రావు పర్యవేక్షణలో జేఏసిని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా రామకిషన్ ఎన్నిక కాగా కన్వీనర్‌గా తహసీల్దార్ ఫణికుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు చెన్నారావుపేట రెవిన్యూ కార్యాలయంలో నూతనంగా జెఏసీ కన్వీనర్‌గా ఎన్నికైన తహసీల్దార్‌ను సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డిప్యూటి తహసీల్దార్ గూడూరు రజిని, సీనియర్ సహాయకులు, కొండమల్ల రవి, ఆర్ఐలు ఎండి.రషీద్, బి.మమత, సర్వేయర్ విద్య, ఎంఎస్‌వో రవళి, జూనియర్ సహాయకులు అంజద్, శ్రావణ్, రాజు, సంతోష్, శోభ, రికార్డు సహాయకులు కోటి, శ్రీను, సిబ్బంది స్రాబాట్, క్రాంతి పాల్గొన్నారు.

# కె సి ఆర్ సభ కోసం ప్రజలు చూస్తున్నారు

### మంత్రి జగదీశ్వర్ రెడ్డి. .....

### రజతోత్సవ సభను విజయవంతం చేయండి.....

### శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్...

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రములో శనివారం రోజున వజ్రోత్సవ సభ సందర్భంగా సమావేశ మందిరానికి సంబంధించిన టిఆర్ఎస్ నాయకులు. హాజరయ్యారు వారిలోరాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తక్కలపల్లి రవీందర్రావు హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ చల్ల ధర్మారెడ్డి పెద్ది సుదర్శన్ రెడ్డి గ్యాదారి కిషోర్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ సాంబారి సమ్మరావు . నాగుర్ల వెంకన్న శోభన్ బాబు వై సతీష్ రెడ్డి రాకేష్ రెడ్డి రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందంఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద భారీ బహిరంగ సభ పనులను పరిశీలించిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రివర్యులు జగదీష్ రెడ్డి మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్షలాదిమంది రాబోవు ఈ సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నరు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు భోగస్ హమిలుగా రోజురోజుకు ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం నమ్మకం లేకుండా పోయిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పైన వ్యతిరేకంగా ఉన్న ప్రజలు సభకు భారీ గా హాజరై సక్సెస్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభ కు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు సభకు సంబంధించి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు

అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ సభా పనులు వేగంగా జరుగుతున్నాయి సభ కోసం వచ్చే కార్యకర్తలకు అన్ని రకాల సదుపాయాలు చేస్తున్నట్లు తెలిపారు 10 లక్షల వాటర్ బాటిల్ 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ యేల్తూరి స్వామి తంగేడ నగేష్ పో రెడ్డి రవీందర్ రెడ్డి కడారి రాజు గోల్లే మహేందర్ గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి జూపాక జడ్సన్ సాతూరి శంకర్ మదార్ ఈర కమలాకర్ వేముల సమ్మయ్య మదన్ మోహన్ రావు వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ బాబురావు నవీన్ రావ్ వంగ సతీష్ డుకిరే రాజేశ్వర్ రావు శివాజీ సతీష్ రాజేశ్వరరావు శ్రీకాంత్ యాదవ్ చిట్టి గౌడ్ ఉట్కూరి కార్తీక్ భగవాన్ గౌడ్ డెంగు రమేష్ తక్కలపల్లి వినయ్ రావు బొంకురి కార్తీక్ నవీన్ అనిల్ మురళి మహిళా నాయకులు రామ భాగ్య తదితరులు పాల్గొన్నారు..



## నాలల పూడికతీత ప్రణాళిక బద్దంగా చేపట్టిండి

### వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ మహా నగరం వరద ముంపుకు గురికాకుండా!!నాలల పూడికతీత ప్రణాళిక బద్దంగా చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పేర్కొన్నారు. శనివారం జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్, అధికారులతో వర్షాకాలంలో మహా నగరం వర!!ద ముంపుకు గురికాకుండా నివారణ నిమిత్తం ముందస్తుగా చేపట్టాల్సిన నాలాల పూడికతీ!!తతదితర చర్యలపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ!!బల్దియా పరిధిలోని అన్ని డివిజన్లలో!! ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రధాన నాలాలు పరిశీలించి పూడికతీత కొరకు ప్రతిపాదనలు సమర్పించిన మేరకు, గ్రేటర్ వరంగల్ లోని నగరంలోని వడ్డేపల్లి, భద్రకాళి, నయింనగర్, బొందివాగు, శాఖరాశికుంటా ప్రధాన నాలాలతో పాటు 33 ప్రధాన నాలాలు, యూటీ లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ ల పూడికతీత పనువెంటనే టెండర్ ప్రక్రియ పూర్తిచేసి వర్షాకాలం ప్రారంభం కాకముందే!! ఆయా పూడికతీత పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లు శ్రీనివాసరావు, రవి కుమార్, సంతోబాబు, మాధవి, డీఈ లు రాజ్ కుమార్, రంగారావు, సారంగం, కార్తీక్ రెడ్డి, ముజమ్మిల్, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.



## 4వమహాసభ కరపత్రం ఆవిష్కరణ

భీమదేవరపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాలుగవ జిల్లా మహాసభల కరపత్రం తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు ఆవిష్కరించారు. శనివారం రోజున తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ గొల్లూరి ప్రవీణ్ కుమార్ కరపత్రం ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా లో నాలుగవ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ ఈ కార్యక్రమంలో బుద్ధి జీవులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు విద్యార్థి సంఘ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిందలఅంజన్న తెలంగాణ రైతాంగ సమితి సహాయ కార్యదర్శి కొత్తూరి ఇంద్రసేన తెలంగాణ రైతాంగ సమితి సహాయ కార్యదర్శి కుమారస్వామి తెలంగాణ డప్పు కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి జగన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గడ్డం సంజీవ్ తొగిరి ఐలయ్య రైతు నాయకులు సన్నపు నరేష్ ప్రైస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## డ్రగ్స్ పై పోరు యాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ

భీమదేవరపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

డ్రగ్స్ పై పోరుయాత్ర గోడపత్రిక మహిళా సంఘ నాయకులు ఆవిష్కరించారు. శనివారం రోజున మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో మహిళా సంఘ నాయకులు కరపత్రిక ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ ఈనెల 21 మాణిక్య పూర్ గ్రామంలో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర జరగనున్న ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ కోదండరాం హాజరవుతున్నారని తెలిపారు. పోరు యాత్రలో మహిళా సంఘాలు ప్రజా సంఘాలు దళిత బహుజన సంఘాలు డ్రగ్స్ నిర్మూల కోరుకునే ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రవీణ్, ఎంఈఓ సునితఎస్సై సాయిబాబు, ఏపీవో దేవానంద్, డాక్టర్ సుధాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వలక్ష్మారెడ్డి భీమిదేవరపల్లి మండల జెఎస్సి చైర్మన్ డ్యాగల సారయ్య, ఎదుల పురం మొగిలి, చె ప్యాల ప్రకాష్ ఉప్పుల కుమారస్వామి గాండ్ల పద్మ ఎండి షబీనా మేకల వీరన్న దండు లక్షి ్మ మాజీ మహిళా అధ్యక్షురాలు రజిత ఎర్ర కార్తీక్ వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు





# వరంగల్ వార్త

## మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎంపిక

భీమదేవరపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

భీమదేవరపల్లి మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రోజున హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ వరంగల్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు చేతుల మీదుగా మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా ఐదవ సారి చిదురాలస్వరూప ఉపాధ్యక్షురాలుగా బొక్కల స్రవంతి, మండల మహిళా విభాగ ప్రధాన కార్యదర్శిగా ఉప్పులూరి సుహాసిని, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గాదపాక శారద, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా అంబాల మంజుల, ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు స్వరూప మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని హుస్నాబాద్ నియోజకవర్గం, అన్ని గ్రామాల్లోని బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సేవలను తెలియపరుస్తానని రాబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా నాయకులు ఎంపికైన వారిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు

## మహిళా హోంగార్డ్ కు సత్కారం..

### పదవీ విరమణ సందర్బంగా అభినందనలు

భీమదేవరపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన మహిళా హోం గార్డ్ పార్వతి మెహతను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం సీపీ కార్యాలయంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్బంగా భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ద వహించాలని సిపి పదవి విరమణ చేసిన హోం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## కంటి ఆసుపత్రికి ఆర్థిక సహాయం

భీమదేవరపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

హనుమకొండలోని కంటి ఆసుపత్రికి పేద ప్రజల సేవలకు మండల మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పునూరి సుహాసిని ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం రోజున ప్రైవేట్ ఐ ఆస్పత్రి కి ఇంటర్నేషనల్ ఏరియా డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు కు పేద ప్రజలకు కంటికి సంబంధిత మెరుగైనవైద్య సేవలు ఉచితంగా అందజేయడం కోసం 50 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేసినట్టు సుహాసిని తెలిపారు.



జనగామ వార్త

# భూ భారతి చారిత్రాత్మక చట్టం

**- భూ భారతి ద్వారా భూములకు భరోసా**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భూ భారతి చారిత్రాత్మక చట్టం అని, భూ భారతి ద్వారా భూములకు భరోసా ఇస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపైన జరుగుతున్నా అవగాహన సదస్సుల్లో భాగంగా శనివారం స్టేషన్ ఘనపూర్‌లోని రైతువేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పాల్గొన్నారు. ముందుగా భూభారతి చట్టం లోని ప్రభుత్వ మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందిస్తుందని తెలిపారు. ధరణి కంటే అత్యంత ఉత్తమ మైన పోర్టల్ భూ భారతి అని పేర్కొన్నారుదాదాపు 10లక్షల సాధాబైనామ దరఖాస్తు లను పరిష్కరించడానికి భూ భారతి ద్వారా మంచి అవకాశం వచ్చిందన్నారురాబోయే రోజుల్లో గ్రామ పరిపాలన అధికారి వస్తారని, భూ భారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఏర్పడిందని.. ఇలా రెవెన్యూ వ్యవస్థ ను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోందన్నారుఅవగాహన సదస్సులో రైతులు తెలియజేసే సలహాలు, సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవలన్నారుఅనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతు భూభారతి చట్టం ద్వారా బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు.భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందన్నారు భూ భారతిలో అప్పీల్ వ్యవస్థ ఉందని..సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూమి సర్వేనెంబర్, సరిహద్దులు, పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి ముందు భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.పహాణిలని ఆన్లైన్ లోనే కాక. అఫ్‌లైన్ లో కూడా భద్రపరచడం జరుగుతుందన్నారుఈ సమావేశం లో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, మండల తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## టోల్‌ప్లాజాను ఢీకొట్టిన లారీ

**- తప్పిన పెను ప్రమాదం**

*రఘునాథపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*



మద్యం మత్తులో ఓలారీ డ్రైవర్ టోల్ ప్లాజాను ఢీకొట్టి సంఘటన రఘునాథపల్లి మండలకేంద్రంలోని కోమల్ల టోల్ ప్లాజాలో శనివారం చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నాగర్‌కర్నూల్ కు చెందిన మక్కల శంకర్ టీజీ 07 టి3344 నంబరుగల లారీతో హైదరాబాద్ నుంచి హన్మకొండకు వెళ్తున్నాడు తాగిన మత్తులో లారీని నిర్లక్ష్యంగా నడుపుతూ కోమళ్ళ టోల్‌ప్లాజా బూత్‌ను లారీ బలంగా ఢీకొట్టింది, ఈ ఘటనలో టోల్‌బూత్ పూర్తిగా దెబ్బతినడంతోపాటు టోల్ సిబ్బంది బండి శ్రీనాథ్‌గౌడ్ స్వల్ప గాయలతో బయటపడ్డాడు. అదేవిధంగా అక్కడే ఉన్న స్విఫ్ట్ కారు కూడా పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేసి నిందితులను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై డి.నరేష్ యాదవ్ తెలిపారు.

## హన్మంతాపూర్‌లో ఎలుగుబంటు సంచారం

**- సందర్శించిన ఫారెస్ట్ అధికారులు**

*నర్మెట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*



నర్మెట మండలంలోని హనుమంతపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఎస్.యాకూబ్ గ్రామస్తుల సమాచారం మేరకు శనివారం ఉదయం ఎలుగుబంటు చూశామని గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామస్తుల సమాచారం మేరకు అటవీశాఖ అధికారి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఇజాజ్ రఘునాథ్‌పల్లి బీట్ అధికారి రమేష్ నాయక్, పంచాయతీ కార్యదర్శి యాకూబ్ ఎలుగుబంటి సంచరించిన ప్రాంతాన్ని సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు ఉదయం సాయంత్రం సమయంలో ఒంటరిగా తిరగరాదని, ఏదైనా తప్పనిసరి పరిస్థితి ఉంటే గుంపులుగా వెళ్లాలన్నారు. ఎలుగుబంటు కనబడితే గట్టిగా శబ్దం చేయాలని తెలిపారు. నీటి వసతి ఉన్న ప్రాంతానికి వెళ్ళినప్పుడు జాగ్రత్తగా వెళ్లాలన్నారు. చుట్టుపక్కల గ్రామాలను వెంటనే అప్రమత్తం చేయాలన్నారు. ఏదైనా ఇబ్బందికరంగా ఉంటే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన ఆదర్శ పాఠశాల విద్యార్థి

*రఘునాథపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*



జేఈఈ మెయిన్స్ ఫలితాలలో రఘునా థపల్లి మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ కాలేజ్ విద్యార్థి మనుపాటి సాగర్ ఆల్ ఇండియా క్యాటగిరి ర్యాంకులలో 7626 ర్యాంకు పొందడమే కాకుండా జేఈఈ అడ్వాన్స్ పరీక్షకి అర్హత సాధించాడు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ ఆంగ్ల ఉపాధ్యాయుడు, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ గణేష్ కందగట్ల విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. సాగర్ ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు మోడల్ స్కూల్లో విద్యనభ్యసించాడు. ఇలాంటి మెరుగైన ఫలితాలు ఎలాంటి ఖర్చు లేకుండా ప్రభుత్వ విద్యతో సాధించాలంటే మీ పిల్లలని మోడల్ స్కూల్‌కి పంపించాలని ప్రిన్సిపల్ మండలంలోని తల్లిదండ్రులను కోరారు. సాగర్ విజయం పట్ల తన తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మల్లం శ్రీధర్, రాజు, మోహన్ రావు, శ్రీను, రవి, సౌజన్య ప్రియ, రుద్రమదేవి, విజయ, శశికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*రఘునాథపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం గర్భిణిలకు, బాలింతలకు, చిన్నారులకు అంగన్వాడీ సెంటర్లలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్ వాడీ టీచర్లు సూచించారు. రఘునాథపల్లి 1 అంగన్వాడీ కేంద్రాలలో శనివారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల తల్లులు, గర్భిణిలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అలాగే పిల్లలు వయస్సుకు తగ్గట్టుగా ఎదుగతారని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జోగు అరుణ, సిఏ శారీప, ఆశ వర్కర్ రజిత, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# బెంగాల్‌లో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలి

**- వీహెచ్‌పీ ఆధ్వర్యంలో భారీ నిరసన**

*జనగామ టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*

ఇటీవల కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ బోర్డు ప్రకటన తదుపరి పశ్చిమ బెంగాల్ లో చోటుచేసుకుంటున్న అల్లర్లు, హిందువులపై దాడులను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. బస్టాండ్ శివాజీ చౌక్ నుండి బైక్ ర్యాలీ చేపట్టి కలెక్టర్ కార్యాలయాన్ని చేరుకున్నారు. అనంతరం అక్కడే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు, నినాదాలు చేశారు. తదుపరి కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ని కలిసి వెంటనే బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రపతి గారికి చేరేలా వినతిపత్రాన్ని సమర్పించారు. అట్టి పత్రాన్ని తప్పకుండా పై అధికారులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమ నిర్వహకులు మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ మమత బెనర్జీ హిందువుల పట్ల కక్షయ పూరితంగా ఇట్టి కుట్రలకు తెరతీసిందని జీహాదీ తీవ్రవాదులను, రోహింగ్యాలను, టీఎంసీ గూండాలను హిందువులపై ఉసిగొలిపి అల్లర్లకు పాల్పడిందని అన్నారు. హిందువులపై అకృత్యాలు, అమానుష దాడులు, మహిళలపై అత్యాచారాలతో అమానుష దాడులకు పాల్పడుతున్నారని, హిందువులు భయాందోళనలకు గురై బెంగాల్ వదిలి పారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, వెంటనే టీఎంసీ ప్రభుత్వాన్ని బహిష్కరించి, మమతా బెనర్జీని అరెస్ట్ చేసి, తీవ్రవాదులను దేశం నుండి తరిమివేయాలని ఇట్టి చర్యల్లో పాల్గొన్న ఎవ్వరిని వదిలిపెట్టకుండా శిక్షించాలని, వెంటనే బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు.. విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, బాలనారాయణ, కోశాధికారి రంగ నర్సింహ్మారావు, పట్టణ అధ్యక్షులు అంబటి బాలరాజు, సభ్యులు రవికుమార్, హర్షవర్ధన్, బైరునాథ్, సుంచు శ్రీకాంత్, ఆంజనేయులు, రామకృష్ణ, రాథోడ్, ఉపేందర్, వేణుగోపాల్, సత్యనారాయణ, కేదారీశ్వర్, నాగరాజు, రమేష్, శ్రీకాంత్, అనీల్ గౌడ్, అశోక్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



నర్సంపేట వార్త

# రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి

నర్సంపేట, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త



ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ 13, 14 వార్డుల సన్నాహక సమావేశాన్ని పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అధ్యక్షతన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, జిల్లా నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి మునిగాల వెంకటరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్‌రావు నేతృత్వంలో 250 పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ చేయటం జరిగిందని, డయాలసిస్ సెంటర్, రక్తనిల్వల కోసం బ్లడ్ బ్యాంక్ కరోనా కష్టకాలంలో పెద్ది పిలుపుతో రాష్ట్రానికే నర్సంపేట రక్తదాతగా నిలిచిందన్నారు. పెద్ది చొరవతో నర్సంపేటలో అంతర్గత బీటీ రోడ్లు, సీసీరోడ్లు, మిషన్‌భగీరథ పథకం, ద్వారా ఇంటింటికి తాగునీరు సౌకర్యం కల్పించిన ఘనత పెద్ది సుదర్శన్‌రెడ్డికి దక్కుతుందని, ఆరు గ్యారంటీలు, 420 హామీలు, 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు. మినీ 420 హామీలు కాదు 420 అబద్దాలు ప్రజలకు క్షమాపణ చెప్పండి. ఆరు గ్యారంటీలు అమలు చేసేదాక ప్రజలు బిఆర్ఎస్ మీ వెంట పడుతూనే ఉంటదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాబీ సైనికులుగా మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం 13వ వార్డు బీఆర్ఎస్ పార్టీ యూత్ ఆయకులు మండల వినోద తల్లి మండల కమల హార్ట్ సర్జరీ కాగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్, క్లస్టర్ బాధ్యులు బండి రమేషన, సీనియర్ నాయకులు వాసం సాంబయ్య, 13, 14వ వార్డు అధ్యక్షులు ఆబోతు రాజు, నాయిని వేణుచందర్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ మెంబర్ నాయిని సునీత, పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, పట్టణ ప్రచార కార్యదర్శి మేడిద శ్రీనివాస్, ఒకటవ వార్డు అధ్యక్షులు కొల్లాపురం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవం

నర్సంపేట, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త



సమాజంలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడం, వాహనాల వినియోగం ఎక్కువ కావడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. పర్యావరణం ఆటవీ, వాతవరణ మంత్రిత్వ శాఖ సూచనల మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ గత నవంబర్ మాసంలో నిర్వహించిన గ్రీన్ ఒలంపియాడ్ టెస్ట్‌లో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులైన మీరు ఈ పర్యావరణ పరిరక్షణా చర్యలు చేపట్టడానికి మీ వ్యక్తిగత జీవితంలో ఒక ప్రధాన బాధ్యతగా స్వీకరించాలని వారు విద్యార్థులకు సూచించారు. బాలాజీ విద్యార్థులు మొత్తం 183 మంది ఈ ఒలంపియాడ్ టెస్ట్ రాయగా అందులో 10 మందికి మెరిట్ సర్టిఫికెట్‌లను 173మంది విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్లను 173మంది విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎండి రియాజుద్దీన్, ప్రదీప్‌చౌదరి, క్రాంతికుమార్, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గౌస్ ఆశయ సాధన కోసం పోరాడుతాం

నర్సంపేట, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త



ఎంసిపిఐ(యు) అగ్రనేత పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు మహ్మద్ గౌస్ ఆశయ సాధన కోసం పోరాడుతామని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి అన్నారు. నర్సంపేట మండలం మదన్నపేట గ్రామంలో 19-04-2025 రోజున గౌస్ నాలుగో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గౌస్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని వామపక్ష శక్తులు, సామాజిక శక్తులు, ఐక్యం కానిదే ఈ దేశం దోపిడి నుండి విముక్తి కాదన బలంగా కోరుకున్నాడని అందులో భాగంగానే బిఎల్ఎఫ్‌ను బలోపేతం చేయడం కోసం తుది శ్వాస వరకు గౌస్ కృషి చేశారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేశెట్టి సదానందం, గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్, మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య, గుర్రం రవి, ఆకుల రాజేందర్, కందికొండ సాంబయ్య, కేశెట్టి సూరయ్య, కేశెట్టి శ్రీను, వక్కల రాజమౌళి, వైనాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**-ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి**

నెక్కొండ, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూరిపల్లి మండలం నెక్కొండ జిల్లా వరంగల్‌లో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ శ్రీగోపాలశోభన్ బాబుపిఆర్‌టియుస్ అసిస్టెంట్ బయోసైన్స్ గోపాల శోభన్‌బాబు పిఆర్‌టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుని ఉద్యోగ విరమణ సన్మానోత్సవ సమావేశంలో ముఖ్య అతిథిగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత వైభవాన్ని పాఠశాలల్లో తీసుకురావడానికి ఉపాధ్యాయ లోకం కృషి చేయాలని అందుకు అనుగుణంగా ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇప్పించే బాధ్యత ఎమ్మెల్సీగా తీసుకుంటానని ఉద్యోగ ఉపాధ్యాయులలో నెలకొన్న అభద్ర భావాన్ని తొలగిస్తూ పెండింగ్లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి త్వరలోనే ముఖ్యమంత్రి కలుస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎమ్మెల్సీ శ్రీపాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందిస్తూ భవిష్యత్తులో ఉపాధ్యాయ లోకానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ గోపాల శోభన్‌బాబు జీవితం భావి జీవితం భద్రంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిజిహెచ్ఎం పరమేశ్వర్ పాల్గొన్నారు.

## మిని స్టేడియంలో కబడ్డీ, రెజ్లింగ్ క్రీడల శిక్షణ



నర్సంపేట, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త

జిల్లా యువజన క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టివైఎస్ సత్యవాణి ఆధ్వర్యంలో మిని స్టేడియం నర్సంపేట యందు కబడ్డీ ఇంచార్జి కోచ్ యాట రవకుమార్ ముదిరాజ్, రెజ్లింగ్ ఇంచార్జి కోచ్ సిరపురపు మహేష్ విక్షణలో ప్రతిరోజు ఉదయం 5:30 గంటల నుండి 7:30 గంటల వరకు సాయంత్రం 5:30 గంటల నుండి 7:30 గంటల వరకు బాల బాలికలకు కబడ్డీ రెజ్లింగ్ క్రీడల శిక్షణ కొనసాగుతుందని ఈ యొక్క శిక్షణలో పాల్గొనాలనుకునే విద్యార్థులు ప్రతి రోజు ఉదయం సాయంత్రం మిని స్టేడియం నర్సంపేటలో జరిగే కబడ్డీ, రెజ్లింగ్ క్రీడల శిక్షణకు హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాలకు కబడ్డీ శిక్షణ కొరకు 9666623438, రెజ్లింగ్ శిక్షణ కొరకు 6305271260 నెంబర్లను సంప్రదించాలని, డివైఎస్ఒ టివైఎల్ సత్యవాణి ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్

నెక్కొండ, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త



నెక్కొండ మండలంలోని పిట్టకాలు బోడుతండా గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు భూక్య స్వరూప తల్లి బాదావత్ వాలి అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పరామర్శించి మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి లావుడ్య తిరుమల్, చౌహాన్, మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, గ్రామస్తులు బీమన్న, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి నర్సంపేట డిపో జేఏసీ చైర్మన్‌గా కొలిశెట్టి రంగయ్య

నర్సంపేట, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త





ఆర్టీసి నర్సంపేట డిపో జేఏసీ చైర్మన్‌గా కొలిశెట్టి రంగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక నర్సంపేట పురపాలక సంఘంలో ఆర్టీసి నర్సంపేట డిపోకు చెందిన వివిధ యూనియన్ల నాయకులు సమావేశం ఏర్పరుచుకొని నూతన డిపో జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. డిపో జేఏసీ చైర్మన్‌గా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్,డబ్ల్యుఎఫ్) డిపో అధ్యక్షులు కొలిశెట్టి రంగయ్యను జేఏసీ చైర్మన్‌గా, తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టిజెఎంయు) డిపో సెక్రటరీ గొలనకొండ వేణును వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. కన్వీనర్లుగా ఎంకే స్వామి, (టిఎంయు) పీసీ పాలన్(ఈయు) ఎండి.జానీపాషా, మంద రాజు, నామాల అశోక్‌కుమార్, ద్యాగల వెంకట్రాం నర్సయ్య, ఎన్.రాజాలు తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత యుగాది క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్డీవో

నర్సంపేట, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త



త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీఆచార్యా ప్రబోధానంద యోగీశ్వర్ల దివ్య ఆశీస్సులతో వరంగల్ జిల్లా నర్సంపేటలో త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్‌ను నర్సంపేట ఆర్డీవో ఉమారాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం త్రైత శకం తెలుగు క్యాలెండర్‌లను రెవిన్యూ అధికారి శ్రీనివాస్‌కి కార్యాలయ సిబ్బందికి నర్సంపేట అగ్నిమాపక దళం పోలీసు సిబ్బందికి వితరణ చేశారు.

# నైని బొగ్గు గని ప్రారంభంతో సింగరేణికి 34 సంవత్సరాల భవిష్యత్తు

*భూపాలపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు సింగరేణి సీఎండీ బాలరామ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల అధికారులు, యూనియన్ నాయకులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఏర్పాటు చేశారు. సింగరేణి కాలరీస్ కంపెనీ తన 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో అడుగుపెట్టడం గర్వకారణం. ఒడిశా రాష్ట్రం అంగూల్ జిల్లాలో నైనీ బొగ్గు బ్లాక్‌ను ఏప్రిల్ 16న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు వర్చువల్‌గా ప్రారంభించారు. సింగరేణి సిఎండి బలరామ్, డైరెక్టర్లు స్వయంగా పాల్గొనడం ఈ కార్యక్రమాన్ని చారిత్రాత్మకంగా నిలిపింది. 2016లో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కేటాయించిన ఈ బ్లాక్‌కు అనుమతులు, భూసమస్యలు, పర్యావరణ క్లియరెన్సుల వల్ల తవ్వకాలు ఆలస్యం అయ్యాయి. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమర్థ నాయకత్వం, సిఎండి బలరామ్ కృషితో కేంద్రం మరియు ఒడిశా ప్రభుత్వాలతో సమన్వయం సాధించామన్నారు. ఇందులో కేంద్ర



బొగ్గు శాఖ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి సహకారం ఉందని. త్వరలోనే 800!!3 థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, ప్రతిష్టాత్మకమైన వీకే ఓ సి కూడా త్వరగా పూర్తి చేయాలని. సింగరేణి బొగ్గు గనులకు మాత్రమే కాకుండా ఇతర మినరల్ మైన్స్ కు కూడా సంస్థ విస్తరించాలనేది లక్ష్యమని, సి ఎం డి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉత్పత్తి సామర్థంతో పాటు కార్మిక సంక్షేమం కూడా గణనీయంగా మెరుగైందని వివరించారు. 35-40 వయో పరిమితిని పెంచడం, కార్మికులకు రూ.1 కోటి ప్రమాద బీమా, కాంట్రాక్టు కార్మికులకు రూ.5,000 బోనస్, తీది లైజన్సింగ్ అధికారుల నియామకం, రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఒప్పందం, త్వరలో హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు సిఎండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు, రాజేశ్వర్ రెడ్డి, ఓసి టు పిఓ వెంకట్రామిరెడ్డి, ఎస్ ఓ టు జి ఎం ఎస్ కవీంద్ర , సిఎంఓఏఐ ప్రెసిడెంట్ జే.వెంకటరమణ , ఏజెంట్ కేటికే 1 గ్రూప్ , ఏజీఎమ్ ఐఇడి జోతి , కేటికే ఓసి3 పిఓ బిక్షమయ్య , సిఎంఓఏఐ సెక్రటరీ కల్తీ రమేశ్, గుర్తింపు సంగం ఏఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి ఎం రమేశ్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి. శ్రీనివాస్ , ప్రాతినిథ్య సంగం ఐఎన్‌టియూసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి మధుకర్ రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి. రాజేందర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*

జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేట్ జూనియర్ కళాశాల యజమానుల నుంచి 2025-26 సంవత్సరమునకు గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగుల విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఎంసెట్ శిక్షణ అందించుటకు కార్పొరేట్ కళాశాలల ఎంపిక దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి బి. విక్రమ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల జూనియర్ కళాశాల యజమానులు ఈపాస్ వెబ్సైట్ ద్వారా ఈనెల 17నుంచి 30లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ప్రతితో పాటు కళాశాల ధ్రువపత్రాల వివరాలను జతచేసి, ఐడిఓసి బిల్డింగ్ లోని మొదటి అంతస్తులోగల రూమ్ నంబరు ఎఫ్25లో అందించాలని విజ్ఞప్తి చేశారు. మే5 నాటి నుంచి ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

*రఘునాథపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. శనివారం మండలంలోని మాదారం ప్రాథమిక పాఠశాలకు, గ్రామం నుండి వచ్చే విద్యా సంవత్సరానికి గాను ముందస్తుగా బడిబాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించి మాదారం గ్రామంలోని వాడ వాడన పర్యటిస్తూ తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల మీద గౌరవాన్ని కలిగించే విధంగా వారిని ప్రోత్సహించి మా యొక్క పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి. గాను ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత విద్య ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫామ్‌లు అలాగే అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులను సమకూర్చుతు న్నందున తప్పకుండా అందరూ తల్లిదండ్రులుమీ యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించవలసిందిగా కోరారు. పాఠశాలలో జరిగే కార్యక్రమాలను గూర్చి కరపత్రాలు ముద్రించి ప్రతి ఇంటింటికీ పాఠశాలలో జరిగే వివరాలను పాంప్లెట్ రూపంలో అందించడం జరిగిందని తెలిపారు. దీనికి ప్రతి స్పందిస్తూ తప్పకుండా వచ్చే విద్యాసంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎండి అబేధాబేగం, శ్రీకాంత్, సిఆర్పి కనకయ్య పంచాయతీ సెక్రెటరీ కుమార్, ఏఎన్ఎం సెల్లా, అంగన్వాడి టీచర్ మంగమ్మ, ఆశా వర్కర్ సత్తమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



## శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన

*పాలకుర్తి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*



పోషణ పక్షంలో భాగంగా పాలకుర్తి మండలం తొర్రూరులో ఎర్లీ చైల్డ్ కేర్ ఏజికేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా 3నుండి 6ఏళ్ల పిల్లలను ప్రీ స్కూల్ కు నమోదు చేసుకొని వాళ్లకు సిలబస్ ప్రకారం మంచి అలవాట్లు, అటపాట, కథ, సృజనాత్మకత, శాస్త్రీయ పరిజ్ఞానంపై అంగన్వాడి టీచర్లు అవగాహన కల్పించారు. అనంతరం ఒకపూట సంపూర్ణ భోజనంలో తల్లులకు పిల్లలకు పౌష్టికాహారం అందించారు. శాపంతి భోజనాలు చేశారు. అన్నం తినే ముందు తిన్న తరువాత అలాగే బాత్రూం కు వెళ్లి వచ్చిన తరువాత సబ్బు తో చేతులు కడుగుకోవాలని నేర్పించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ మల్లేశ్వరి, టీచర్లు శోభ, అనసూయ, మహేశ్వరి గర్భిణీ స్త్రీలు, బాలింతలు తల్లులు, పిల్లలు, కిషోర బాలికలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

*రఘునాథపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*

స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా తహసిల్దార్ మోసిన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను వారు అభినందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయటం ద్వారా వేసవిలో ప్రజల దాహాన్ని తీర్చే సత్కార్యం చేయటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం తాసిల్దార్‌ను శాలువాతో సన్మానించారు. క్లబ్ జోన్ చైర్మన్ లయన్ కూరెళ్ళ ఉపేందర్, పూర్వ జోన్ చైర్మన్ గంద్ర శ్రీకాంత్, పూర్వ అధ్యక్షులు శంకర్ రెడ్డి, లక్ష్మణ్, కార్యదర్శి కె ప్రదీప్ కుమార్, కోశాధికారి కోళ్ళ రాజు, సభ్యులు రహీం,కర్ణాకర్, మహేందర్ రెడ్డి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




జయశంకర్ వార్త

## భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*

భూపాలపల్లి మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల రైతులకు ప్రజాప్రతినిధులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి చట్టం స్థానంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం 2025 అందరి రైతులకు అవగాహన కల్పించుట కొరకై 21 వ తేదీన భూపలపల్లి మున్సిపాలిటీలోని ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది అని భూపాల్ పల్లి తహసిల్దార్ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మండలాధికారులు పాల్గొని రైతులకు భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు అందరూ పాల్గొని ఈ అవగాహన సదస్సును విజయవంతం చేయగలరని కోరారు.

## మృతుని కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

*మల్హార్ రావు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ రేపాల విజయ్ కుమార్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ మనో ధైర్యంతో ఉండాలని, పార్టీ అని విధాల అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, జిల్లా యువ నాయకులు జక్కు రాకేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నంనేని మధుసూదన్ రావు, పార్టీ మాజీ అధ్యక్షుడు తాజోద్దీన్ నాయకులు అక్కపాక సమ్మయ్య, బూడిది సదానందం, రావుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు వైర్లు తెగిపడి శ్రీ గంధం చెట్లు దగ్ధం

### నష్ట పరిహారం కోసం మహిళా రైతు డిమాండ్

*చిట్యాల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ;*

మండలంలో గత మూడు రోజుల క్రితం కురిసిన వడగళ్ల వాన, ఈదురుగాలులతో విద్యుత్ వైర్లు తెగిపడి మహిళా రైతు సాగుచేసిన శ్రీ గంధం, ఎర్రచందనం, జామ తోట దగ్ధమైంది. వివరాలిలా ఉన్నాయి . గుంటూరు పల్లి గ్రామానికి చెందిన మహిళ రైతు పాలెపు మాధవి రాంబాబు ముచ్చినిపర్తి శివారులో తనకున్న 1.20 ఎకరాలలో గత ఆరేళ్లుగా శ్రీ గంధం, ఎర్రచందనం, జామ తోట ను సాగు చేసినట్లు చెప్పారు. పక్కన ఉన్న రైతు పొలం వద్ద గత నాలుగు రోజుల క్రితం కురిసిన వడగళ్ల వాన, బీభత్సమైన గాలులకు విద్యుత్ వైర్లు తెగి తమ పంట పొలం పై పడినట్లు చెప్పారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తాము సాగుచేసిన శ్రీ గంధం, ఎర్రచందనం, జామ మొక్కలు పూర్తిగా దగ్ధమై కాలిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. విలువైన మొక్కలు కాలిపోవడంతో తమకు రూ 15 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు చెప్పారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి, తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: రైతు సంక్షేమంలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ సచివాలయం నుండి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్ చౌహాన్‌తో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని యాసంగి సీజన్‌లో వరిధాన్యం కొనుగోలుగా రైతులకు అందుబాటులో ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సీజన్‌లో 70లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా రాష్ట్రంలో 8వేల 329కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే 8లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ధాన్యం విక్రయించేందుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అర్హులకు సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు గోదాంలో



ఉన్న సన్నబియ్యాన్ని పరిశీలించాలన్నారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు నీటిపారుదల అధికారుల సమన్వయంతో త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టొప్పో, కె.వీరబ్రహ్మచారిలతో కలసి మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. మే మొదటి వారం నుండి వరికోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కేంద్రాల వద్ద అన్ని మౌలిక సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీలో జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్దిదారునికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ మధుసూదనరాజు, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, మిషన్ భగీరథ ఈఈ కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ సురేష్, డిహెచ్‌ఎస్ఓ మరియన్న, డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాదించిన శ్రీచైతన్య విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్19,ప్రభాతవార్త: ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసిన నాసా ప్రాజెక్ట్‌లో భాగంగా ఇండియా నుండి జాతీయ స్థాయిలో శ్రీచైతన్య విద్యార్థులు ద్వితీయ బహుమతి సాదించారని పాఠశాల ప్రిన్సిపల్ దాసరి మధు తెలిపారు. శనివారం సంబందిత విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలు, గోల్డ్‌మెడల్స్‌తో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు గోడల మధ్య మాత్రమే విద్యాబోధన కాకుండా శాస్త్రసాంకేతిక నైపుణ్యాలను పునికిపుచ్చుకొని భావితరాలకు సుఖవంతమైన జీవితాన్ని అందించేందుకు వినూత్నమైన రీతిలో ప్రాజెక్టులను నిర్వహించి తద్వారా మానవాళికి తోడ్పాటు అందించడంలో శ్రీచైతన్య విద్యార్థులు, ఉపాధ్యాయులు



నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టులో 11మంది విద్యార్థులు పాల్గొని రిలేటివిస్టిక్ ఆస్ట్రోనమి అనే ప్రాజెక్టు నిర్వహించిన ఎం.డి జైద్, అక్షయ, లిఖిత్, అవిక్, రామ, మోక్షిత్, మలాని, వర్ష, దీక్షిత, టీచర్ కాశీ విశ్వనాథ్‌లు ఈ ఘనత సాదించారన్నారు. పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డిజిఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్, సీ ఇంచార్జ్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**-మాజీ మంత్రి సత్యవతిరాథోడ్,**

**మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24సంవత్సరాలు పూర్తిచేసుకొని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌లు అన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ రతజోత్సవ సభకు మహబూబాబాద్ జిల్లా నుండి అత్యధికంగా పదివేల మందికిపైగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరుకావాలని కోరారు. నాటి స్వర్గీయ ఎన్.టి.రామారావు సంక్షేమ ఫలాలను రుచిచూపిస్తే ఈ రోజు కేసిఆర్ సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణ ప్రజలకు కడుపునిండా తిండిపెట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను మామలాగా, అన్నలాగా భావించారన్నారు. తెలంగాణలో సకలజనుల సమ్మెలో అన్ని కులాల, మతాల, వర్గాల వారికి




ఏకతాటికిపైకి తెచ్చిన నాయకుడని కొనియాడారు. ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఉద్యమ నాయకుడు పాలకుడు కాలేదని అనేకమంది అవాకులు, చెవాకులు పేలారని వాటన్నింటిని అదిగమించి రాష్ట్రంలో పది సంవత్సరాలు సుభిక్షంగా పాలన కొనసాగించిన గొప్ప నాయకుడన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రపంచంలో తెలంగాణ ముఖచిత్రాన్ని నిలిపిన నాయకుడు కేసీఆర్ అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పదిహేను నెలల్లోనే చతికిలపడ్డారని ఎద్దేవా చేశారు. పదిమందిని ఏకతాటిపైకి తీసుకరాలేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని ఏం బాగుచేస్తారని మండిపడ్డారు. తెలంగాణ చరిత్రను కేసీఆర్ నిలబెడితే రేవంత్‌రెడ్డి చరిత్రను కూలగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు, రేవంత్‌రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు. గత పదిహేను నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అన్నారు. గతంలో మేము తీసుకొచ్చిన అభివృద్ధి పనులే ఇప్పుడు శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రజలపై కనికరం లేదని, కాంగ్రెస్ నాయకులకు పదవులు ఉంటే సరిపోతుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీసంఖ్యలో గులాబిదండు కదలిరావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గద్దె రవి, చిట్యాల జనార్దన్, గోగుల రాజు, రంజిత్, అశోక్, పాషా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

## జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన వశిష్ట్‌గౌడ్

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్19,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్‌లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఉమ్మగాని మధు-కృష్ణవేణి దంపతులు కుమారుడు వశిష్ట్‌గౌడ్ 98.22శాతంతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఆల్‌ఇండియా ర్యాంకు 7300సాదించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు వశిష్ట్‌గౌడ్‌ను మార్గదర్శి బిఈడి కాలేజ ప్రిన్సిపల్ ఉమ్మగాని అరుణ్‌కుమార్, కిసాన్ పరివార్ సిఈవో వివేక్, టియుడబ్ల్యూజె(ఐజేయు)జిల్లా అధ్యక్షుడు సి.హెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, గిరి, శేఖర్, పల్లె శ్రీనివాస్, జ్ఞానేందర్‌లు అభినందించారు.

## కార్పోరేట్ కళాశాలల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్19,ప్రభాతవార్త: 2024-25సంవత్సరానికి గాను కార్పోరేట్ కళాశాలల ప్రవేశపథకంలో భాగంగా ఉత్తమ కళాశాలలను ఎంపిక చేయడానికై జిల్లాలోని జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అధికారి ఎం.నర్సింహస్వామి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిక చేసిన కళాశాలలకు విద్యార్థులను ప్రతి సంవత్సరం కేటాయించడం జరుగుతుందని ఈ పథకంలో భాగంగా ప్రతి విద్యార్థికి ఫీజు, బుక్స్, వసతి, భోజనం ఇతర అవసరాలకు గాను రూ.35వేల చొప్పున చెల్లించడం జరుగుతుందని, పాకెట్ మనిగా విద్యార్థికి రూ.3వేల చొప్పున చెల్లించడం జరుగుతుందని, అదేవిధంగా ఎంసెట్ కోచింగ్ ఉచితంగా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ నెల 30లోగా దరఖాస్తులను ఆయా కళాశాలలు ఆన్‌లైన్‌లో చేసుకోవాలన్నారు.

## గోర్ మాటి సదస్సును విజయవంతం చేయాలి

మరిపెడ,ఏప్రిల్19,ప్రభాతవార్త: ఈ నెల 26న జరిగే మాకుల బావసింగ్ మహరాజ్, మ్యారామా యాడీ క్షేత్రంలో జరిగే ఒడ్డు తిరుగు, గోర్ మాటి సదస్సును విజయవంతం చేయాలని మాజీ ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. శనివారం మండలంలోని తండధర్మారంలో జాదవ్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో జాతర వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోర్‌మాటి సదస్సులో ఏడుగురు మాతల యొక్క చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించడం, వారికి బోగ్ బండారో సమర్పించడం, జాతి గురువులు, ఆరుగురు గురువులకు కలియుగ దేవుడు బాలాజి మహరాజ్, ఇష్ట భక్తులు హాతిరామమహరాజ్, బుడియ బాబుమహరాజ్, లోక మసంద్ మహరాజ్, లింగ మసంద్ మహరాజ్, జాతి మహరాజ్ సాధువులు, సంతులు, బావాలు భగత్‌ల చేతుల మీదుగా ఘనగా బోగ్‌బండారో కార్యక్రమం జరుగనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని మేధావులు, ఉద్యోగులు, నాయకులు మేధోమదన సదస్సులో పాల్గొనాలని కోరారు. ఆలయ పూజారి సీతారాంనాయక్, మూడవత్ రవినాయక్, ప్రవీణ్‌నాయక్, మాకులతండా పూజారి అర్జునాయక్, తండానాయకులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*చిన్నగూడూరు,ఏప్రిల్19,ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం మండలంలోని ఉగ్గంపల్లిగ్రామ రైతు వేధికలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి సేవలు అందించాలనే సదుద్ధేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం భూభారతి నూతన ఆర్‌వోఆర్ చట్టం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పోర్టల్ ద్వారా చిన్నచిన్న పొరపాట్లు ఉన్నా సరిదిద్దుకోవచ్చన్నారు. వికేంద్రీకరణ ద్వారా క్షేత్రస్థాయిలో భూ సమస్యను గుర్తించి సంబందిత తహశీల్దారు, రెవెన్యూ డివిజనల్ అధికారి అడిషనల్ కలెక్టర్, కలెక్టర్, కమిషనర్ తదితర స్థాయిల్లో సమస్యను



పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి ద్వారా సమస్యల పరిష్కారానికి ఇబ్బందులు తలెత్తవని ఇప్పుడు నాథన్ చట్టం ద్వారా సమస్య సులభంగా పరిష్కారం అవుతుందన్నారు. తొర్రూరు ఆర్డీవో గణేష్ రైతులకు, ప్రజలకు భూభారతి చట్టంలోని అంశాలను చదివి వినిపించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

-ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

మండలకేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో నడిచే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. రైతుల వివరాలను సేకరించిన ఆన్‌లైన్‌లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తుతే సంబందిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌వో ప్రేమ్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కృష్ణవేణి, తహశీల్దారు మహబూబ్‌అలీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను రారాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*నరసింహుల పేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*



రైతులను రారాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సంపేట రాము గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సొసైటీ బ్యాంకు వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఖర్చు లేకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి బోనస్ 500 రూపాయలు చెల్లించడం జరుగుతుందని మండలంలోని ప్రాథమిక సొసైటీ వారి ఆధ్వర్యంలో పెద్దనాగారం నరసింహులపేట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఎవరు కూడా మధ్య దళారులకు అమ్మకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసే దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కే రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అలవాల శ్రీనివాస్ గుండాల బిక్షం రాజేందర్ యాదగిరి సోమేష్ రైతులు కే సోమిరెడ్డి వెన్నం వెంకన్న కిషన్ నాయక ప్రాథమిక సొసైటీ సిబ్బంది వెంకన్న శివ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ ఇంటర్, టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

*మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్19,ప్రభాతవార్త:*

ఈ నెల 20నుండి 26వరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ ఇంటర్, టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ ఓపెన్ ఇంటర్‌కు సంబందించి జిల్లాలో బాలికల జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల, టి.ఎస్ మోడల్ స్కూల్, తొర్రూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తంగా మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పదోవ తరగతి పరీక్షలకు మహబూబాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జమాండ్లపల్లి జెడ్పిహెచ్‌ఎస్, తొర్రూరు పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తంగా ఇంటర్మీడియెట్‌లో 708మంది, పదోవ తరగతిలో 485మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు పెర్కొన్నారు. పరీక్ష సెంటర్ల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాలకు ఎలాక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, పరీక్షలకు ఒక గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని పూర్తి వివరాలకు ఎసిజిఈ మందుల శ్రీరాములును సంప్రదించాలన్నారు.

# అమ్మ స్మృతి వనం నిర్మించి మామిడి కాయల పంపిణీ

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 19*



తల్లిని మించిన ప్రేమ మూర్తి ఈ ప్రపంచంలో లేదంటే అతిశయోక్తి కాదు ప్రపంచంలో కెల్లా తీయనైన పదం అమ్మ, అమ్మ కంటే గొప్ప భద్రత ఎక్కడా లేదు అమ్మ ప్రత్యక్ష దైవం అమ్మ రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనిది అలాంటి తల్లికి తన వ్యవసాయ క్షేత్రంలో స్మృతి వనం నిర్మించి అందులో మామిడి తోటను పెంచి అందులో వచ్చిన పంటను తన తల్లి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం గ్రామస్తులకు ఉచితంగా పంచి పెడుతున్న సందర్భం మండల కేంద్రంలో చోటు చేసుకుంది వివరాలలోకి వెళితే మండల కేంద్రానికి చెందిన గంజి శ్రీనివాసరెడ్డి తన తల్లి ఉపేంద్రమ్మ జ్ఞాపకార్థం ఆమె స్మృతి వనం వద్ద నాటిన మామిడి చెట్ల కాయలను దాదాపు 4 వందల మంది గ్రామస్తులకు శనివారం పంచిపెట్టారు అమ్మ నాన్న ఫౌండేషన్ స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ చనిపోయిన తన తల్లి కోరిక మేరకు మనకు ఉండడమే కాదు నలుగురికి ఉపయోగపడిన నాడే మానవజన్మ సార్థకమవుతుందని తన తల్లి ఎప్పుడూ అంటూ ఉండేవారని ఆమె అడుగు జాడలను నేడు ఆచరించడం ఆమె అడుగు జాడల్లో నడవడం నా బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బతో గొర్ల కాపరి మృతి

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 19*

వడదెబ్బకు గొర్ల కాపరి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం చిన్ననాగరం గ్రామానికి చెందిన భత్తి పట్ల ఐలయ్య రోజు మాదిరిగానే మేకలు కాయడానికి వెళ్ళాడని శుక్రవారం అధికంగా ఎండ తీవ్రతతో ఎండ దెబ్బకు తాళలేక మధ్యాహ్నం మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు కాగా మేకలు గొర్ల కాయడం జీవనం గా కొనసాగించే కుటుంబం పెద్ద దిక్కు మృతి చెందడంతో ఆర్థికంగా కుంగుబాటు గురవుతామని ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు

# కేసులతో భయపడే పార్టీ కాదు కాంగ్రెస్ పార్టీ

*నరసింహుల పేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*



కేసులతో భయపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని కాంగ్రెస్ పార్టీ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్ అన్నారు. బిజెపి ప్రభుత్వం కేవలం రాజకీయ లబ్ధి కోసం మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయం చేస్తున్నారని బిజెపి ప్రభుత్వం పతికార రాజకీయాలు పాల్పడుతూ శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై దాఖలు చేసిన కేసులకు నిరసనగా తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి పిలుపుమేరకు శనివారం నిరసన కార్యక్రమానికి బయలుదేరిన జరిగిందన్నారు.

# తొర్రూరు వార్త

# ధాన్యం తూకాలను ప్రారంభించాలి

*తొర్రూరు,ఏప్రిల్ 19,ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వరి ధాన్యాన్ని వెంటనే తూకాలు ప్రారంభించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని తొర్రూరులోని వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యాన్ని గత 15 రోజులుగా ఆరబెట్టుకున్న రైతులు తూకాలు జరగటం లేదని ఆవేదనతో ఉన్నారని అన్నారు. ఒకవైపు ప్రకృతి విలయతాండవం చేస్తూ భారీ వర్షాలు వడగాలులతో వరి మొక్కజొన్న మిర్చి పత్తి మామిడి కూరగాయల తోటలు అపార నష్టం కలిగిస్తుందని అన్నారు. అలా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 25 వేల నష్టపరిహారం ఇవ్వాలని రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం వచ్చిన కొనుగోలు కేంద్రాలలో తూకాలు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్న రైతులకు నీడ, మంచినీరు, కరెంటు సౌకర్యం బార్థాన్ అందుబాటులో ఉంచాలని కోరారు. కొనుగోళ్ళు జరుపటానికి పాలకమండలి, అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరన్న, చిర్రసూరి, జిల్లా నాయకులు శ్రీరాం పుల్లయ్య రామ్మూర్తి, శాంత విజయ, మంజుల సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం క్రీడలు

## ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి

*తొర్రూరు,ఏప్రిల్ 19,ప్రభాతవార్త*

ఆరోగ్యవంతమైన సమాజం కోసం యువతకు క్రీడలు అవసరమని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొర్రూరు ఏఎంసి చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి సౌజన్యంతో కీర్తి శేషులు హనుమాండ్ల మాధవరెడ్డి స్మారక ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలిబాల్ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిదులుగా ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలతో కలిసి హాజరై వాలిబాల్ క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత సెల్‌ఫోన్ యుగంలో యువత క్రీడలను పక్కన పెడుతున్నారని ఇటువంటి క్రమంలో ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడోత్సవాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. నేటి యువత డ్రగ్స్‌కు, సెల్‌ఫోన్‌లకు అలవాటు పడి క్రీడా మైదానంలో ఆటలను మరిచిపోతున్నారని క్రీడలు అంతరించిపోకుండ యువతకు స్ఫూర్తిగా క్రీడాకారులను ప్రోత్సహించడం అవసరమని తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆమోదంతో ఇండోర్ స్టేడియంకు అనుమతిచ్చారని అతి త్వరలో పని పూర్తి అయ్యే విధంగా కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు సూరం ఉపేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఎంఈఓ బుచ్చయ్య, మండల, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు మంగళపల్లి రామచంద్రయ్య, జినుగ సురేందర్ రెడ్డి, ఉద్యోగులు కొండం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## భాగస్వామ్యంతో సామర్థ్యాలు సాధించాలి

*గూడూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

పాఠశాలల భాగస్వామ్యంతో విద్యార్థుల విద్యాసామర్థ్యాలను వెలికి తీసే అవకాశం లభిస్తుందని మండల విద్యాధికారి రవికుమార్ అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ట్వీనింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయి. 5,6,7 తరగతుల విద్యార్థులు వివిధ అంశాలలో తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం సుజాత, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు క్రీడలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కబడ్డీ రన్నింగ్, మ్యూజికల్ చైర్, దర్జీ బాల్, సాంస్కృతిక అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు విద్యార్థులకు బోధనలో పలు మెళకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రమేష్ బిక్షపతి, అనిత, నిర్మల, వెంకటేశ్వర్లు, రాజు, గోపి, శ్రీలత, ఆదినారాయణ, వసంత, మనోహర్, సుమతి, పుష్పలీల పాల్గొన్నారు






## హక్కుల కోసం పోరాడిన గౌస్

*గూడూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

నిరుద్యోగులు, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు ఎండి గౌస్ అని ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు. గూడూరులో శనివారం నిర్వహించిన గౌస్ నాలుగో వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గౌస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన ఎండి గౌస్ ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. చిన్నప్పటినుండే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితులై సిపిఎం పార్టీలో చేరి అనంతరం ఓంకార్ నాయకత్వంలో ఏర్పడిన ఎం సిపిఐ పార్టీలో చేరి అంచలంచెలుగా ఎదిగి జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా లాల్ నీల్ జెండాలు ఏకం కావాలని తపించి సమసమాజ స్థాపన కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన వ్యక్తి అని, వరంగల్ జిల్లాలో 1984 తర్వాత అనేక నిర్బంధాలు దాడులు కేసులు ఎదుర్కొని పార్టీని నమ్ముకున్న పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటూ అనేక భూ పోరాటాలు, నిరుద్యోగులు, కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించి వారి హక్కుల కోసం పోరాటాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కటకం బుచ్చి రామయ్య, బండారి సత్యం, పి నవీన్, వెంకన్న పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి : కొత్తపల్లి రవి

*కొత్తగూడ ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని 92,000 మంది గ్రామపంచాయతీ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 చట్టాలను వెంటనే విరమించాలని ఆయన డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అనే పద్ధతిలో సిబ్బంది వేతనాలను పెంచాలని ఆయన కోరారు. ప్రతినెల ఒకటో తారీకు నాడే వేతనాలు సిబ్బందికి అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. లేనియెడల అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నెల 24వ తారీఖున టియుసిఐ, సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు తదితర సంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్



పట్టణంలో జరగబోయే సదస్సుకు గ్రామపంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగిందని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కొత్తగూడ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా మిడతపల్లి రవి, ఉపాధ్యక్షులుగా చింత యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా చిరబోయిన కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా ల్యాదల్ల రాకేష్, కోశాధికారిగా కత్తి సాగర్, కార్యవర్గ సభ్యులుగా కవిత చింత సంజీవ, పాష, చిరబోయిన రవి, ఎర్ర రామచందర్ ,మిడితపల్లి మహేష్ తదితరులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు ల్యాదల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకోని కాంగ్రెస్ ప్రభుత్వం


**కొత్తగూడ,గంగారం మండలాలకు సాగునీరు అందించని మంత్రి సీతక్క**

**ఫోటో కాల్ లేకున్నా మంత్రి సీతక్క కుమారునికి అధికార సమావేశాల్లో పెద్దపీట వేయొచ్చా?**

**వడగళ్ల వానకు ఒక్క రైతును పరామర్శించిన దాఖలు లేవు : బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి**

*కొత్తగూడ ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా పథకాల పేర్ల తో ప్రజలను మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనమైన వేణు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోఉండి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రజలను అన్ని విధాలుగా ఆలోచించి ప్రజలకు ఉపయోగపడే విధంగా పథకాలు పెట్టి ఇంటింటికి గుర్తుండేలా చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు ఆరోపణలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులను మోసం చేసిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టి మహిళలను అభివృద్ధి చేస్తున్నామని, మహిళలు వారికి పనులు లేకుండా బస్సు ప్రయాణం తిరగడం లేదని, పెళ్లిళ్లకు, నిత్యవసరానికి ప్రయాణం చేస్తున్నారు తప్పా.. దానికి మహిళలకు ఎంతో సేవ చేసినట్టు గొప్పగా చెప్పుకుంటుంది అని ఆమె అన్నారు. పాకాల చెరువు ఎండిపోకుండా నీళ్లను



తీసుకొచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆ ఘనత కేసీఆర్ కి దక్కుతుందని, తెచ్చిన నీళ్లను ఇప్పుడు మంత్రి అయిన సీతక్క కొత్తగూడ, గంగారం మండలాలకు సాగునీరు అందించకుండా గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాజీవ్ యువ వికాస్ పేరిట దరఖాస్తులు తీసుకోవడం కానీ పరిష్కారం చేయడంలో విఫలమైందన్నారు. అంతేకాకుండా ప్రజల సమస్యపై ఎన్నో దరఖాస్తులు తీసుకున్న ఒక్క దరఖాస్తునికి మేలు చేసిన దాఖలాలు లేవు అన్నారు. తన కుమారునికి ఏ పదవి ఉందని ఫోటో కాల్ లేకున్నా అధికార సమావేశంలో పెద్దపీట వేయడం సరైనదే నా అని ఆమె ప్రశ్నించారు. ఇటీవల కాలంలో వడగళ్ల వానకు రైతు పొలాలు నేలరాలి తీవ్ర నష్టానికి గురైన ఒక్క రైతును కూడా పరామర్శించిన దాఖలాలు లేవని ఆమె అన్నారు. అనంతరం ఈనెల 27న ఎల్కతుర్తి లో ఏర్పాటుచేసిన టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని గోడపత్రికలను ఆవిష్కరించారు. పొగళ్లపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త పొట్టి సత్యం మృతి చెందడంతో దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఒడిసిఎం ఎస్ వైస్ చైర్మన్ దేశి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మనవెన వేణు, మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, సొసైటీ డైరెక్టర్ ఢిల్లీ మోహన్ రావు, విద్యార్థి సంఘం జిల్లా నాయకులు కొనకటి ప్రశాంత్, కొత్తగూడ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ భూపతి తిరుపతి శ్యామల,వేలుబెల్లి మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్ , గుంజేడు మాజీ సర్పంచ్ అజ్మీర రజితరమేష్, సాదిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ స్వప్న లింగన్న , తాటివరం వేంపల్లి మాజీ ఉప సర్పంచ్ సురేష్ , సదానందం , గంగారం మండల అధ్యక్షులు ఇరుప సూరయ్య, ఈసం సమ్మయ్య, అజ్మీర రాజన్న, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పై ప్రచారం

*కొత్తగూడ ఏప్రిల్ 19 ప్రభాతవా*

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్ , జై సంవిధాన్ పై ప్రచార కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు, ములుగు అసెంబ్లీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ వారి సూచనల మేరకు, మండల అధ్యక్షులు వజ్జ సారయ్య వారి నేతృత్వంలో కర్ణగండి, ముస్మిం, బొత్తవానిగూడెం లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బానోత్ రూప్సింగ్ ప్రతి ఇంటింటికి పాదయాత్ర చేపట్టి భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించారు వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం లక్షణాలు ప్రపంచంలో లిఖించబడిన ప్రతి రాజ్యాంగానికి సాధారణ మరియు విశిష్ట లక్షణాలు ఉంటాయి. రాజ్యాంగ రచన సమయానికి ఆ దేశంలో నెలకొని ఉన్న రాజకీయ సాంస్కృతిక చారిత్రక పరిస్థితులు ఈ లక్షణాలలో చోటు చేసుకుంటాయి అలాంటి లక్షణాలు భారత రాజ్యాంగంలో కూడా చాలా ఉన్నాయి. అతిపెద్ద భారత రాజ్యాంగం, దృఢ అదృఢ రాజ్యాంగం, సమాఖ్య ఏక కేంద్ర రాజ్యం, పౌరసత్వం , ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు , ప్రాథమిక విధులు, పార్లమెంటరీ తరహా ప్రభుత్వం, ఏక కేంద్ర లక్షణాలు కలిగిన సమాఖ్య వ్యవస్థ. గల గొప్ప లక్షణాలు కలిగిన రాజ్యాంగం దీని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి బాధ్యత ఉంది రాజ్యాంగం ఉన్నంతవరకే దేశంలోని ప్రజలు పరిపాలన సురక్షి తంగా ఉంటుంది అని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి . కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న. మాజీ జెడ్పిటిసి కారోజు రమేష్. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్. కాడబోయిన జంపయ్య వైస్ మాజీ ఎంపీపీ . కే ఉపేంద్ర చారి కాంగ్రెస్ కొత్తగూడ బ్లాక్ ప్రధాన కార్యదర్శి. గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బడే నాగజ్యోతి

*గంగారం ఎప్రిల్ 19ప్రభాతవార్త*

గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో ఇటీవల కాలంలో లో అనారోగ్యంతో మృతి చెందిన,దుర్గం సమ్మక్క,జనగం పాపమ్మ కుటుంబ సభ్యులను శనివారం ములుగు మాజీ జడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి కుటుంబసభ్యులను పరామర్శించారు కుటుంబసభ్యులకు బీఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారికి మనోదర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో బీఆర్ ఏస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య,సీనియర్ నాయకుడు ఈసం సమ్మయ్య,ఇస్లావత్ బాలకృష్ణ,దుర్గం నారాయణ ,వెంక్కన్న, పాపయ్య, యకంబరం, శంకర్,సోషల్ మీడియా ఇంచార్జి,జనగం రవి తదితరులు పాల్గొనన్నారు



# భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ

-భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం

-జయశంకర్ భూపలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-కాటారం రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన




కాటారం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం తెచ్చినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి(భూమి హక్కుల రికార్డు చట్టం)2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పనలో ప్రజలు అడిగిన సమస్యలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ లభిస్తుందని అన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి నిపుణుల కమిటీతో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ప్రత్యేకించి రైతులకు భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని కానీ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందని తెలిపారు. భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని సివిల్ కోర్టుకు వెళ్లాలని కానీ భూ భారతి చట్టంలో తహశీల్దార్ నుండి ఆర్డీఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్‌కు వెళ్లడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి ఏడాది భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను నవీకరణ చేస్తారని తెలిపారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్‌లోని రికార్డుల ఆధారంగా బ్యాంకర్లు రుణాలు ఇస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై ప్రతి ఒక్కరూ సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు వస్తే పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ప్రభుత్వ పరంగా ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ చట్టంతో భూములకు హక్కులు, పట్టాదారు పాసు పుస్తకాలు అందచేస్తామని, భూమి వివరాలను కూడా పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ధరణి నుంచి కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున రెవెన్యూ అధికారులు సమగ్రమైన, స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 4మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. వచ్చే నెలలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని, అందరం కలిసి ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని, రైతులు అవగాహన కలిగి ఉండాలని, ఏదేని సహాయతకు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డులాగే భూధార్ కార్డు జారీ చేస్తామన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండంచల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత వస్తుందన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్లో అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో దరఖాస్తుకు పది రూపాయల ఫీజు చెల్లిస్తే తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ ఏ.నాగరాజు, ఎంపిడిఓ అడ్డూరి బాబు, నాయబ్ తహసీల్దార్ మార్క రామ్మోహన్ గౌడ్, గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి తనిఖి చేసిన డిప్యూటి డియంహెచ్‌వో

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్19,ప్రభాతవార్త:



జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని దయాగ్నస్టిక్ సెంటర్‌ను శనివారం జిల్లా డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ ప్రమీలరావు ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. జిల్లాలోని పిహెచ్‌సిల నుండి శాంపిల్స్ వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రీ ఏజెంట్స్ అన్ని సమయానికి వస్తున్నాయా అని పరీక్షలను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. డాక్టర్ జ్యోతిరెడ్డిని స్టెడ్స్ టెస్టులు నిర్వహిస్తున్నారా రిపోర్టులను సమయానికి ప్రజలకు అందిస్తున్నారా అని అందేలా చూడాలన్నారు. ఉద్యోగులు సమయానికి రావాలని సమయపాలన పాటించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా టీహబ్‌ను రాష్ట్రంలో మొదటి వరుసలో ఉంచాలని, ల్యాబ్ మేనేజర్ అనురాధను రికార్డులు, రిజిస్టర్‌లు, స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. వారి వెంట సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డిఈవోలు ప్రసాద్, భవాని, ల్యాబ్ టెక్నీషియన్‌లు ఉన్నారు.

## లింగగిరిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చెన్నారావుపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పెద్దమ్మగుడివద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరి అయ్యాయి. ఈ మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు చింతం కుమార్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మాజీ సర్పంచ్‌లు భాస్కర్, చంద్రయ్య, గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, కిరణ్‌కుమార్, వెంకన్న, నరేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

రఘునాథపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :



అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందరాదని, ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం, మండలంలోని కోమల్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించి, రైతుల చిరునామా, ఫోన్ నంబరులను సరైన విధంగా నమోదు చేయాలని, అధిక సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, అకాల వర్షాల దృష్ట్యా వాతావరణానికి అనుగుణంగా తగిన జాగ్రత్త చర్యలు ముందుగానే చేపట్టాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. జిల్లాలో ఐకేపీల ద్వారా (114), ప్రాథమిక సహకార సంఘాల ద్వారా (67)తో మొత్తంగా (181) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు (1,493) రైతుల వద్ద (8091) మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. అలాగే (85) మంది రైతుల నుంచి (305) మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేశామని, అదే విధంగా (1,408) రైతుల వద్ద (7786) మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు వివరించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో మొత్తం (4,200) టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందరాదని, తడిసిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యాన్ని మిల్లర్లకు తరలించడమే కాకుండా రైతు ఖాతాలో నగదు జమ అయ్యేంతవరకు అధికారులు బాధ్యత వహించాలన్నారు.



జిల్లాలో రారైస్ మిల్లులు (42), బాయిల్డ్ రైస్ మిల్లులు (18)తో మొత్తంగా (60) రైస్ మిల్లులు ఉన్నాయన్నారు. ధాన్యంపై ఎవరూ కూడా కోతలు పెట్టకూడదని, మిల్లుల్లో హమాలీలను అధిక సంఖ్యలో నియమించుకొని ధాన్యం బస్తాలను త్వరగా అన్ లోడింగ్ చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా ధాన్యం విక్రయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు సూచనలు ఇస్తూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డీపీఎం అధికారులు టీంల వారీగా ఒక మండలంలోని నాలుగు పీపీసీ కేంద్రాలను సందర్శించి, అక్కడి రైతులకు ధాన్యం కొనుగోళ్లు, తేమ శాతం, విక్రయాలు, అకాల వర్షాలపై అవగాహన కల్పించాలన్నారు. కొనుగోళ్లు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సరిగా జరిగే విధంగా, ఎక్కడా కూడా ఎటువంటి సమస్య తలెత్తకుండా జిల్లా, మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, తనిఖీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా సివిల్ సప్లై అధికారి సరస్వతి, డిఎం సివిల్ సప్లైహతీ రామ్ తాహసీల్దార్ ఎండి. మోషిన్ ముస్తాబా, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మీ సీసీ లు సంపత్, ఎల్లాస్వామి, రేణవతి రైతులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

బచ్చన్నపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:



సిపిఎం ఆధ్వర్యంలో గోపాల్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని గుడిసెల కేంద్రంలో కొల్లూరి యాదగిరి సాయమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడైన కొల్లూరి రవి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చన్నపేట మండల ఇన్‌చార్జి సుంచు విజేందర్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం రవి ముందుకొచ్చి సేవా దృక్పథంతో సేవా కార్యక్రమాన్ని చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చే విషయంలో ముందుచూపు లేకపోవడం శోచనీయమన్నారు. ఆరకోరగా వస్తున్న మిషన్ భగీరథ నీటిని నిరంతరాయంగా ప్రజలకు అందించి ప్రజల దాహార్తిని తీర్చాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ నాయకులు రామగళ్ళ అశోక్ కంత్రి ఐలయ్య, నిర్మల, మమత, లక్ష్మీ, మీనా, రాజేశ్వరి, కవిత, అనిత, పోశవ్వ, భాగ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవం సంబరాలు

తరిగొప్పుల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండల కేంద్రంలోని పీఎం ప్రభుత్వ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బానోత్ రవీందర్ ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి నెల్లుట్ల జానకి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన, ఉచిత సౌకర్యాలు లభిస్తాయని, ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయుడు రవీందర్ తన తోటి ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలకు అందిస్తున్న విద్యా ప్రగతి చదివి వినిపించి, ఉచిత విద్యా,అన్ని సౌకర్యాలు కల్గిన ప్రభుత్వ పాఠశాలకు తల్లిదండ్రులు తమ పిల్లలను పంపించాలని,విద్యార్థులను అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.అనంతరం పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థుల నాట్య ప్రదర్శనలు, కరాటే, యోగ విన్యాసాలు, ఉపన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు గ్రామాల పరిధిలోని కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్**

జనగామ టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :



రైతులు ఆయా గ్రామాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని లింగాలఘనపురం, బచ్చన్నపేట, రఘునాథపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చిటకోడూర్ గ్రామానికి సంబంధించి ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కేంద్రానికి పైన తెలిపిన మండలాల్లోని గ్రామాల రైతులు ధాన్యాన్ని తీసుకువస్తున్నారని, కానీ ఇప్పటికే ఆయా గ్రామాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని. కావున తమ గ్రామ సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

## ఊరకుంట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా చేయాలి

బయ్యారం,ఏప్రిల్19,ప్రభాతవార్త:



మండలంలోని గంధంపల్లి-కొత్తపేట గ్రామాల మధ్యలో ఉన్న ఊరకుంట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే ఇచ్చిన సిఫారసు లేఖను బయ్యారం సింగిల్‌విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్‌లు శనివారం రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 62లో సుమారు 4.33ఏకరాల విస్తీర్ణంలో గల ఊరకుంట చెరువు పూడిక తీయడం వల్ల గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి మంచినీటి కొరత తీరుతుందని, మత్స్యకారుల చేపల పెంపకానికి అనువుగా ఉంటుందని, సుందరీకరణ పనులు చేయడం వల్ల గ్రామాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఊరకుంట చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం వల్ల వృద్దులకు, అనారోగ్య సమస్య ఉన్నవారికి, గ్రామస్థులకు వాకింగన చేయుటకు వీలుగా ఉంటుందన్నారు. ప్రతి ఆదివారం నిర్వహించే సంతను కూడా వాకింగ్ ట్రాక్‌పై నిర్వహించుకోవచ్చని, ఊరకుంట చెరువు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవచ్చని మంత్రికి వివరించారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## స్థానిక ఎన్నికలు పెట్టే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు..!

**బడే నాగజ్యోతి**

**మాజీ జడ్పీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్**

**రామప్ప లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పాకాలకు నీరు**

**అందించిన ఘనత బిఆర్ఎస్ దే...**

**ఫోటోకాల్ లేకుండా మంత్రిగారి కొడుకు అధికార**

**కార్యక్రమాలలో పాల్గొనడం సిగ్గుచేటు...**

ములుగు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని కోత్తగూడ మండలంలో జరిగిన సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమ్మనబోయిన వేణు అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగ జ్యోతి గారు మాట్లాడుతూఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉన్నదన్నారు, ఒక్కొక్కరు ఒక బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలిపారు.నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు.పార్టీ రజతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయాలని తెలిపారు.గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని,మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయి తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని,రైతు బంధు లేదు,రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని, అన్నారు. ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని తెలిపారు..ప్రజలు,రైతులు రైతు కూలీల ఇలా అన్ని వర్గాల్లో ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చిందని,అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్ మాత్రమే తెలిపారు..తదనంతరం రజోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు.. కార్యక్రమంలో ఓ డి సి ఎం ఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి గారు, సీనియర్ నాయకులు వీరన్న, నెహ్రూ నాయక్, ఢిల్లీ మోహన్ రావు, సురేష్ నాయక్, భూపతి, తిరుపతి, సాయి కిరణ్, రమేష్ నాయక్, సంతోషరాణి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు అదృశ్యం

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:....





ములుగు జిల్లా వెంకటాపురం పట్టణానికి చెందిన చిడెం సాయి ప్రకాష్ అనే యువకుడు ఈనెల 15వ తేదీ మంగళవారం సాయంత్రం వెంకటాపురం నుండి తన బంధువులను హనుమకొండలోని ఒక ప్రైవేటు వైద్యశాలకు వైద్యం కోసం తన కారులో తీసుకువెళ్లి అదృశ్యమయ్యారు . అయితే హాస్పటల్లో జాయిన్ చేసిన అనంతరం ,ఫోన్ కొంత సమయం పాటు రింగ్ అయి, నో రిప్లై ఆన్సర్ తో, బుధవారం నుండి స్విచ్ ఆఫ్ వస్తున్నట్లు సాయి ప్రకాష్ బంధువులు తెలిపారు. అదృశ్యమైన సాయి ప్రకాష్ వెంకటాపురంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ను ఏర్పాటు చేసి అనేక పర్యాయాలు రక్తదాన శిబిరాలను నిర్వహించి, ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన మంచి యువకుడుగా, ఈ ప్రాంతంలో పేరు తెచ్చుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల తో పాటు పోలీస్ శాఖ ఇతర శాఖలతో సత్సంబంధాలు కలుపుకొని, అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి,రక్తదానంతో ప్రాణదానం చేసీ ఆపద్బాంధవుడుగా ప్రాణదాతగా పేరుగాంచారు కాగ తన సొంత కారును అప్పుడప్పుడు కిరాయిలకు తానే డ్రైవర్ గావేళ్తూ , పనులు బిజీ ఉన్నప్పుడు డ్రైవర్ను పెట్టుకొని టాక్సీ నిర్వహించేవాడు. మంచి మనిషిగా ప్రతి ఒక్కరిని నవ్వుతూ మాట్లాడుతూ, చేయూత సంస్థ ద్వారా అనేకమందికి సహాయం చేసి, సమాజంలో ఆదర్శ యువకుడిగా పేరుగాంచారు. సమాజశావే పరమార్థంగా అనేక రత్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి వెంకటాపురంలో కార్యాలయం ఏర్పాటు చేసుకొని ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసి ప్రజల ద్రాహార్తిని కూడా తీర్చే యువకుడు సాయి ప్రకాశ్ మంగళవారం సాయంత్రం హనుమకొండ ప్రైవేటు వైద్యశాలకు తన సొంత కారులో తానే డ్రైవ్ చేస్తూ బంధువులను తీసుకువెళ్లి అదృశ్యం అవటం పట్ల, వెంకటాపురంలో చర్చనీయాంసమైంది. ఈ మేరకు వెంకటాపురంలోని వారి బంధువులు వెంకటాపురం పోలీస్ స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చేశారు. అయితే అదృశమైంది హనుమకొండ కాబట్టి, అక్కడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయమని స్థానిక పోలీస్ అధికారులు చెప్పటంతో, హన్మకొండ వెళ్లి అక్కడ పోలీస్ స్టేషన్లో సాయి ప్రకాష్ సోదరుడు పిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే సెల్ఫోన్ స్విచ్ ఆఫ్ తో ఉండటం తో తమ కుమారుడు సాయి ప్రకాష్ ఏమైపోయా డోనని వారి కుటుంబ సభ్యులు, కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సాయి ప్రకాష్ మిస్ అఇ అయిదు రోజులు కావస్తున్న శనివారం వరకు కూడా ఎటువంటి సమాచారం అందుబాటులోకి రాలేదు. చేయూత సేవా సంస్థ వ్యవస్థాపకుడు, యువకుడు సాయి ప్రకాష్ అదృశ్యం పై అనేక విధాలుగా చర్చించుకుంటూ, పలువురు గుసగుసలు కథనాలతో చెవులు కొరుక్కుంటున్నారు. అయితే చిడెం సాయి ప్రకాష్ ఎక్కడ ఉన్నా క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని, సాయి ప్రకాష్ కుటుంభం, రక్తదాతలు, మరియు వారి అభిమానులు, స్నేహితులు, బంధు మిత్రులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

## ప్రతీ ఉద్యోగికీ పదవీ విరమణ తప్పదు

**- జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ విక్రమ్‌కుమార్**

బచ్చన్నపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, ఉద్యోగం చేసే సమయంలో సేవా మంచితనంను ఎల్లప్పుడు గుర్తిస్తారని జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ విక్రమ్ కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్‌లో బచ్చన్నపేట ఎస్సీ హాస్టల్ వసతిగృహం వార్డెన్ రేగొండ నరేందర్ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు, హాజరై వార్డెన్ రేగొండ అనిత-నరేందర్ దంపతులను సన్మానించారు. వార్డెన్‌గా చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన అభివృద్ధి అధికారి రవీందర్, (డిఎస్ పీ) టి. నారాయణ, వార్డెన్ నరేందర్ కుమారుడు అజయ్ కుమార్ అనూష, కూతురు అనూష సాయి ప్రణీత్ కుమార్, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది, బంధుమిత్రులు, పలువురు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలి

### మండల ప్రత్యేక అధికారి డాక్టర్ విజయ భాస్కర్

*పరకాల ఏప్రిల్ 19 (ప్రభాత వార్త)*

అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ సూచించారు. శనివారం పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులతో



అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా అర్హత కలిగిన నిరుపేదలనే ఎంపిక చేయాలని ఆదేశించారు. జనాభా దామాషా ప్రకారం మొదటి విడతగా నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ అనంతరం ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ గృహాల మంజూరు చేసిన వెంటనే గృహాలు నిర్మించుకుంటే బేస్మెంట్ పూర్తి కాగానే లక్ష రూపాయలు గోడలు పూర్తి కాగానే మరొక లక్ష, స్లాబ్ వేసిన వెంటనే మరొక రెండు లక్షలు మొత్తం పని పూర్తి కాగానే మరొక లక్ష రూపాయలు వెరసి మొత్తం 5 లక్షలు చెల్లించడం జరుగుతుంది అని అన్నారు ప్రతి స్థాయిలో ఇంజనీరింగ్ సిబ్బంది జియోటాగింగ్ ఫోటో క్యాప్చర్ చేయడం జరుగుతుందని వారు అన్నారు ఇండ్ల మంజూరు విషయంలో ఎవరు కూడా మధ్యవర్తుల వద్దకు వెళ్లకూడదని ముగ్గు పోయడం నుండి పని పూర్తి అయ్యే వరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నుండి జిల్లా కలెక్టర్ వరకు పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా ఒంటిమామిడిపల్లి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

*ఐనవోలు, (ప్రభాతవార్త)*

మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో గల పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యా ర్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల తల్లిదం డ్రుల కమిటీ ప్రోత్సాహంతో, ఉపాధ్యాయులు నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు రంగు రంగుల గౌన్లు వేసి యూనివ ర్సిటీ స్థాయిలో చిన్నారులకు పట్టా ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యా శాఖ అధికారి పులి ఆనందం హాజరై మాట్లాడుతూ మన పిల్లల చక్కటి భవిష్యత్తు కోసం పూర్వ ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు బలమైన పునాది వేయాలన్నారు. జిల్లాలో నే కాకుండా రాష్ట్ర స్థాయి లో మన పాఠశాల పేరు మారు మో గి పోతుందని కొనియాడారు. విశ్వ విద్యాలయంలో ఉన్నత విద్య, పీ హెచ్ డి లాంటి కోర్సులు పూర్తి చే సిన విద్యార్థులకు ప్రభుత్వం ఏదాది వివరన అధికారికంగా స్నాత కోత్స వం నిర్వహించి ఆ కార్యక్రమంలో పట్టాల ప్రదానోత్స వం చేస్తుందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సదానందం మా ట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల తల్లిదండ్రులకు పాఠశాల పైన సదభిప్రాయం కలగటమే కాకుండా ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు చక్కటి అవినావ భావ సంబంధం ఏర్పడుతుందని తెలిపారు. కార్య క్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్, వైస్ చైర్మన్ గోనె రాజు, సభ్యులు క రుణాకర్, రాజు, అడ్వైజర్ మొహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు, విద్యా ర్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలంటూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

*ఏప్రిల్ 19, (ప్రభాతవార్త) హన్మకొండ టౌన్ :*

ఏఐసిసి ఆదేశాల మేరకు శనివారం హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టి పి సి సి మహిళా ప్రెసిడెంట్ శ్రీమతి మొగిలి సునీతా రావు ముదిరాజ్ హనుమకొండ జిల్లా మహిళా రివ్యూ



సమావేశానికి హాజరయ్యారు. అంతకముందు హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ యాత్రను అంబేద్కర్ జంక్షన్ నుంచి ప్రారంభించి అశోక జంక్షన్ వరకు కొనసాగించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర 50 రూ పెంచినందుకు నిరసనగా మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. తదుపరి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం అమలు సమీక్ష కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. సభ్యత్వాలు ఆధారంగా వారందరికీ ఆర్డర్ కాపీలు స్టేట్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు చేతి మీద ఇవ్వడం జరిగింది. తదనంతరం హనుమకొండ డిసిసి ప్రెసిడెంట్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి డిసిసి భవన్ లో రాష్ట్ర మహిళ సంఘం అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ముదిరాజ్ ని సత్కరించడం జరిగింది.

## ఉత్సాహంగా రన్ ఫర్ జీసస్

*పరకాల ఏప్రిల్ 19 (ప్రభాత వార్త)*

మృత్యుంజయుడైన ఏసుకు జేజేలు... మరణాన్ని జయించిన క్రీస్తును ప్రకటిద్దాంఖీ అంటూ క్రీస్తు విశ్వాసులు శనివారం నిర్వహించిన రన్ ఫర్ జీసస్ (ఏసు కోసం పరుగు) ఉత్సాహంగా సాగింది. విజయవాడలోని అన్ని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ లో పెద్ద ఎత్తున విశ్వాసులు పాల్గొన్నారు. తొలుత ఎల్ఐసి కార్యాలయం వద్ద ఎస్ ఐ మిషనరీ ఇంచార్జ్ రేవ,, ప్రత్యూస్ బాబు, పరకాల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్, దేవదాస్, సెక్రెటరీ బోట్ల శ్యామ్ పాల్, ట్రెసర్ కే కోటేష్వర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ జాయింట్ సెక్రటరీ , ఎలీషా, ఏలీయా పాస్టర్ మోసెస్ పాస్టర్ రాజు పాస్టర్ మొగిలి పాస్టర్ సంజీవ పాస్టర్ సాల్మన్ పాస్టర్ లు జెండా ఊపి ఆనందోత్సాహాల మధ్య రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీస్తు వాక్కును ప్రపంచానికి చాటాలని కోరారు. క్రైస్తవులను మతోన్మాదులు చిన్నచూపు చూస్తే సహించేది లేదన్నారు. యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, ఏసు కోసం పరుగెడదాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు బొమ్మ కంటిచంద్రమోళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ సంపత్, పసుల అన్న స్వామి, బొచ్చు జెమిని, దొమ్మటి బాబురావు, బొచ్చు సంపత్ దుప్పటి రాజేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, వివిధ సంఘాల సభ్యులు మడికొండ జేమ్స్ , ఒంటేరు ప్రవళిక, ఒంటేరు మనోహర్ మడికొండ జనార్దన్ ఒంటేరు ప్రమోద్, ఒంటేరు అమర్నాథ్, బొచ్చు అనిల్, బొచ్చు భద్రయ్య, శాంతి కుమార్, ఆంటోని, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




## సోషల్ వెల్ఫేర్ గురుకులంలో ఘనంగా వార్షికోత్సవం వేడుక.

*శాయంపేట, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త)*

మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకులంలో వార్షికోత్సవ వేడుకను ప్రిన్సిపల్ జి.రజిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలు చేప



ట్టారు. ఇందులో ప్రతిభను చూపించిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంఈఓ బిక్షపతి హాజరై మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఉన్న సాంస్కృతిక, సృజనాత్మకత బయటికి వస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయండి....

### సిర్పూర్ కాగజ్ నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్. ఎం సలీం..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని చింతలపల్లి గ్రామంలో 25 సంవత్సరాల పండుగను కెసిఆర్ పిలుపుమేరకు విజయవంతం చేయాలని సిర్పూర్ కాగజ్ నగర్ టౌన్ నియో వర్గ కోఆర్డినేటర్ ఎం సలీం పత్రిక సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ పిలుపు మేరకు రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని 10 లక్షల మంది కార్యకర్తలు హాజరవుతారని వారికి మంచినీళ్ల మజ్జిగ ప్యాకెట్లు మహిళలకు టాయిలెట్లు అన్ని వసతులు ఏర్పాటు చేశామని కేసీఆర్ రాక కోసం ప్రజలు చూస్తున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంద్రమ్మ ఇళ్ల పథకంపై సమీక్షా సమావేశం

*భీమదేవరపల్లి ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):*

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం రోజున ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలస్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామాలలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామాల ఇందిరమ్మ కమిటీలు, పంచాయతీ కార్యదర్శులు మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా లాల్ బహుదూర్ కళాశాల వార్షిక దినోత్సవం

ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) ఏప్రిల్ 19:
స్థానిక లాల్ బహుదూర్ కళాశాల వార్షిక దినోత్సవం శనివారం వేడుకగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ అథ్లెట్ పసుపు నాటి అశోక్ మాట్లాడుతూ "అటెండర్ నుండి గ్రూప్ 1 వరకు వివిధ ఉద్యోగాలలో క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోట ద్వారా ఉద్యోగాలు పొందవచ్చు" అని



తెలిపారు. ప్రతి ఉద్యోగంలో తెలంగాణ గవర్నమెంట్ 2 పర్సంటేజ్ స్పోర్ట్స్ కోటా కేటాయించడం జరిగిందన్నారు. తాను కూడా ఇదే కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతూనే స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. కార్యక్రమమునకు హాజరైన విశిష్ట అతిధి , నెల్లుట్ల సుమన్ మాట్లాడుతూ ఈ కళాశాలలోనే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిగా పాల్గొన్న నేను, నేడు సాంస్కృతిక విభాగం తరపున అతిథిగా రావడం మరవలేనిదని, క్రమశిక్షణతో కష్టపడితే విజయం లభిస్తుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వార్షికోత్సవం ఎప్పుడు కన్నుల పండుగగా జరుపుకుంటామని విద్యార్థులందరూ మంచి విద్యాబుద్ధులు ప్రదర్శించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్లయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి ప్రభాకర్ , సాంస్కృతిక విభాగ అధిపతి సామల సతీష్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. వార్షికోత్సవంలో వివిధ కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. నెల్లుట్ల సుమన్ పాడిన పాటలకు ఆడిటోరియం హోరెత్తి పోయ్యింది.

## శ్రీదేవి ఏషియన్ మాల్ లో అగ్నిమాపక రక్షణ అవగాహన సదస్సు

ఏప్రిల్ 19, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :
అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఐదవ రోజు (తేదీ 19042025) శనివారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో శ్రీదేవి ఎషియాన్ మాల్



హన్మకొండ నందు అగ్నిమాపక రక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పాటించవలసిన మెలకువలు గురించి అగ్నిమాపక కేంద్ర అధికారి ఎల్. దయాకర్ సినిమా థియేటర్ లో పనిచేసే వర్కర్స్ కి, థియేటర్ కి వచ్చే వారికి అనుకోకుండా థియేటర్లో అగ్ని ప్రమాదం జరిగితే ఎలా నివారించాలో ప్రమాదం నుండి ఎలా బయటపడాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సినిమా థియేటర్ యాజమాన్యం, థియేటర్ ఉద్యోగులు, హనుమకొండ అగ్నిమాపక కేంద్రాధికారి ఎల్.దయాకర్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు సబ్సిడీ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి.

హసన్ పర్తి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త
.రైతు సోదరులకు విజ్ఞప్తి:ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం లో ఎన్ ఎఫ్ ఎస్ ఎం స్కీం లో భాగంగా ఆర్ ఎన్ ఆర్ 1504815రేటి వరి విత్తనాలు 50!! సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని హసన్ పర్తి మండల వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. కావలసిన రైతులు తమ పాసుబుక్, ఆధార్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## ఉద్యమకారుల గ్రామ శాఖ అధ్యక్షుడుగా దూదిపాల.జోగిరెడ్డి.

శాయంపేట, ఏప్రిల్ 19,(ప్రభాతవార్త)



మండలంలోని మైలారం గ్రామ ఉద్యమకారుల కమిటీని మండల అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి రవీందర్, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుదిపాల జోగిరెడ్డి, ఉపాధ్యక్షుడు అరికిల్ల వీరయ్య, ప్రధాన కార్యదర్శులు గొర్రె కుమారస్వామి, దూదిపాల రాజిరెడ్డి, కోశాధికారి బొంతల నాగరాజు, కార్యవర్గ సభ్యులు దూది పాల రాంరెడ్డి, సోంటెడ్డి శంకర్, బొంతల సాంబయ్య, ఆకారపు ఐలయ్య, బొంతల భిక్షపతి లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెబోయిన సారయ్య పాల్గొన్నారు.

## నేడే బీసీ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్ష

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్19 :
రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా జ్యోతిబా పూలే బీసీగురుకుల పాఠశాలల్లో 202526 విద్యా సంవత్సరా నికి 6, 7, 8, 9వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి సంబంధించి ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. మొత్తం 6,832 బ్యాగ్ లాగ్ సీట్లుండగా, 26,884 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు రాష్ట్రవ్యాప్తంగా 109 కేంద్రాల్లో పరీక్షనిర్వహించనున్నామని,అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని బీసీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి సైదులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పిట్ట లక్ష్మీనారాయణకు నివాళులర్పించిన రేణుకుంట్ల సదయ్య.

శాయంపేట, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త)
శాయంపేట మండలం తహరాపూర్ గ్రామ పద్మశాలి కులస్తులు పిట్ట సుధాకర్,సుమన్ తండ్రి పిట్ట లక్ష్మీ నారాయణ ఇటీవల అనారోగ్యంతో



మృతి చెందారు.శనివారం ఆయన దశదిన కర్మలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ (తహరాపూర్ గ్రామ మాజీ సర్పంచ్) రేణుకుంట్ల సదయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదయ్యతో పాట గ్రామ మాజీ వార్డు సభ్యులు కొమ్ముల సంతోష్,రేణుకుంట్ల సుమన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు కొమ్ముల విజయ్ కుమార్(నాని), రేణుకుంట్ల కుమార్, బడుగు దామోదర్, చాగంటి రాజయ్య పాల్గొన్నారు.

## రజతోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ బియాబాని

పరకాల ఏప్రిల్ 19( ప్రభాత వార్త)
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసింది వనవాసం అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని సాధించి, అన్ని రాష్ట్రాలకు తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందని బి ఆర్ ఎస్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ బియబాని అన్నారు. ప్రాంతీయ పార్టీగా 25వ రజతోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని 14 వ వార్డులో రజతోత్సవ సభ గోడపత్రికను టీఆర్ఎస్ నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 27న వరంగల్ లో నిర్వహ్హించే 25వ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ప్రతి ఒక్కరు తరలిరావాలని



కోరారు. అనంతరం బియాబాని మాట్లాడుతూ ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని. ఎస్సీ ఎస్టీ మైనార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడడం జరిగిందన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి మహోన్నతమైన పథకాలతో తెలంగాణ ప్రజలకు అండగా నిలిచారన్నారు.. ఆంధ్ర సమైక్య పాలనలో తెలంగాణకు నిధుల కరువు, తెలంగాణ అభివృద్ధికి, ప్రోత్సాహం కరువుఉండేదని, నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా విద్యా ఉద్యోగం వైద్యం, అన్ని రంగాలలో ముందుండేలా కేసీఆర్ వ్యూహాత్మకంగా చేసిన ముందుచూపు ఆలోచన తెలంగాణను అన్ని రంగాలలో ముందుండేలా నిలిపింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ తెలంగాణ ప్రతిష్టను దిగజారుస్తుందని యావత్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరాన్ని మరోసారి దెబ్బ తీసే ప్రయత్నంలో కాంగ్రెస్ మోస పూరిత పాలన కొనసాగిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా వస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు అధ్యక్షుడు బండి వెంకటేష్,మాజీ కో అప్షన్ సభ్యుడు పాడి నవత భగవాన్ రెడ్డి,పట్టణ అధికార ప్రతినిధి ఎండీ మాక్సూద్ ,ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకులంలో ఘనంగా వార్షికోత్సవం వేడుక.

శాయంపేట, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త)
మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకులంలో వార్షికోత్సవ వేడుకను ప్రిన్సిపల్ జి.రజిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో ప్రతిభను చూపించిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంఈఓ బిక్షపతి హాజరై మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఉన్న సాంస్కృతిక,సృజనాత్మకత బయటికి వస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణంకు కృషి చేయాలి.

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ కు శాలువతో సత్కారం.

శాయంపేట, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త)
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కు పార్టీలకతీతంగా నాయకులు కృషి చేయాలని ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ అన్నారు.మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థలం,భవన నిర్మాణంను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఇటీవల రైతు వేదికలు జరిగిన సమావేశంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ (బుజ్జన్న ) నేతృత్వంలో దళిత సంఘం నాయకులకు హామీనిచ్చారు. ఈ మేరకు శనివారం తుడుం వెంకటేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్(బుజ్జన్న)ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.అంబేద్కర్ భవనం నిర్మాణ చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ హర్షనీయం అని పేర్కొన్నారు.ఈ ప్రక్రియ బుజ్జన్న నేతృత్వంలో వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ముక్కెర ముఖేష్ మాదిగ,మామిడి భాస్కర్ మాదిగ, మారపల్లి చిరంజీవి మాదిగ,పోతుగంటి రజినికర్ మాదిగ, కొమ్ముల పరమేష్ మాదిగ, రంగు బాబు మాదిగ,రమేష్ మాదిగ,పోతుగంటి సాంబరాజ్ మాదిగ పాల్గొన్నారు.

